మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



### ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర కమిషన్‌కు చైర్మన్‌ను, పాలక వర్గ మండలిని నియమించాలి

**నర్సాపూర్, జూన్ 23,ప్రభాతవార్త:** ఎస్సీ,ఎస్టీ రాష్ట్రకమిషన్‌కు చైర్మన్‌తోపాటు పాలక వర్గ మండలిని తక్షణమే నియమించాలని హోళియో దాసరికుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, దళిత రత్న అవార్డు గ్రహీత శాఖమూరి యాదగిరి డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 26 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఎస్సీఎస్టీ రాష్ట్ర కమిషన్‌కు చైర్మన్‌ను పాలక వర్గ మండలి సభ్యులను నియమించలేదని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అధికార పార్టీలో ఉన్నా నాయకులకు కాకుండా కుల సంఘాల రాష్ట్ర నాయకులు 33 శాతం ఉన్న ఎస్టీకు, 59 శాతం ఉన్న ఎస్సీల నాయకులను నియమించాలని ఆయన డిమాండ్ చేశారు.ఆర్డీఓ కార్యాలయం నుండి కాకుండా మండల తహశీల్దార్ కార్యాలయం నుండి ఎస్సీ కుల ధృవీకరణ పత్రాలను ఇవ్వాలన్నారు.59 శాతం మంది ఉన్న ఎస్సీ ఉప కులాలకు అందరికి డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలని లేదా 100 గజాల స్థలం ఇవ్వాలని, దళిత బంధు దరఖాస్తు చేసుకున్న వారందరి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈమేరకు ప్రభుత్వం వెంటనే ఈ సమస్యలను పరిష్కరించాలని హోళియో దాసరి కుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, దళిత రత్న అవార్డు గ్రహీత శాఖమూరి యాదగిరి కోరారు.

### చినిగేపల్లిలో తెప్పెల జాతర ఉత్సవాలు



తెప్పెల జాతర నిర్వహిస్తున్న దృశ్యం

**న్యాల్‌కల్, జూన్ 23, ప్రభాతవార్త:**చినిగేపల్లిలో శుక్రవారం తెప్పెల జాతర ఉత్సవాలను గ్రామస్థులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. వర్షాకాలం ప్రారంభమై రోజులు గుడస్తున్నా వరుణ దేవుడు కరుణించ పోతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షాలు సకాలంలో కురువకుంటే గ్రామాల్లో తెప్పెల జాతర ఉత్సవాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా చినిగేపల్లిలో గ్రామ స్థులందరూ తెప్పెలను తయారు చేసుకుని సామూహికంగా గ్రామంలోని హనుమాన్ ఆలయానికి చేరు కుని పూజాలు నిర్వహించి తెప్పెలను నెత్తిపై పెట్టుకుని భజాభజంత్రీల మధ్య భజన చేస్తూ గ్రామ శివా రులోని పెద్ద చెరువు వద్దకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తెప్పెలను, నైవేద్యాన్ని గంగమ్మ తల్లికి సమర్పించారు.



నూతన కమిటీని సన్మానిస్తున్న దృశ్యం

## 25న సిద్దిపేటలో జిల్లా కుమ్మర్ల ఆధ్వర్యంలో 108 బోనాలతో జాతర

**సిద్దిపేట రూరల్, జూన్ 23, ప్రభాతవార్త :** ప్రతి యేటా ఆషాఢ మాసంలో అమ్మవార్లకు(గ్రామ దేవతలకు) కుమ్మర్లే తొలి భోనం సమర్పించాలని, కుమ్మర్లు బోనాలు సమర్పించిన తర్వాత హైదరాబాద్‌లో, రాష్ట్ర వ్యాప్తంగా బోనాల జాతర ప్రారంభం అవుతుందని జిల్లా కుమ్మర్ల సంఘం అధ్యక్షులు దరిపల్లి శ్రీను, ప్రధాన కార్యదర్శి వర్కోలు తిరుపతి, యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి, ఫైలెట్ ఇంచార్జి నెల్లుట్ల విజయ్‌లు తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈనెల 25న జిల్లా కుమ్మర్ల అధ్వర్యంలో 108 బోనాలతో సిద్దిపేట పట్టణంలోని శరభేశ్వర ఆలయం నుంచి కామన్, వెంకటేశ్వర ఆలయం మీదుగా కోమటిచెరువు కట్ట మైసమ్మకు బోనాలు సమర్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మంత్రి హరీష్‌రావు పాల్గొంటారని సిద్దిపేట పరిసరా ప్రాంతాల్లోని కుమ్మర్లు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

**బోనాల ఉత్సవ కమిటీ ఎన్నిక**

కుమ్మర్ల తొలి బోనాల జాతరను విజయవంతం చేయడానికి కుమ్మర్ల తొలి బోనాల ఉత్సవ కమిటీని ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. చైర్మన్‌గా కట్కూరి రవీందర్, వైస్ చైర్మన్‌గా దరిపల్లి ప్రసన్న కుమార్, డైరెక్టర్లుగా మూడపల్లి భూమయ్య, దరిపల్లి శ్రీనివాస్, గోవిందారం శ్రీశైలం, అకునూరి శ్రీనివాస్,నెల్లుట్ల ప్రశాంత్, అనంతారం నగేష్, గోవిందారం సంతోష్, నాంపల్లి బాలకిషన్, నెల్లుట్ల రాజు, దరిపల్లి కుమార్, మర్పడగ కిషన్‌లను ఎన్నుకున్నట్లు వారు వివరించారు. కార్యక్రమంలో శాతరాసి రాజు, సాయిబాబా, రమేష్, రాములు, అంజనేయులు, మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### ఏడుపాయలను దర్శించుకున్న శరత్ చంద్రయాన్



వనదుర్గమ్మను దర్శించుకుంటున్న కుటుంబ సభ్యులు

**పాపన్నపేట, జూన్ 23, ప్రభాతవార్త:** ఏడుపాయల్లో స్వయంభూవుగా కొలువుండి భక్తులతో నిత్యపూజలందుకుంటున్న వనదుర్గా భవాని మాత ఆలయాన్ని శుక్రవారం సౌత్ సంట్రల్ రైల్వే హైద్రాబాద్ డివిజనల్ మేనేజర్ శరత్ చంద్రయాన్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్ని శరత్ చంద్రయాన్ కుటుంబ సభ్యులను ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా శరత్ చంద్రయాన్ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శరత్ చంద్రయాన్ కుటుంబ సభ్యులకు ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈ సందర్బంగా దుర్గమ్మ సమక్షంలో ఆలయ అధికారులు శరత్ చంద్రాయన్ కుటుంబ సభ్యులను శాలువాలతో సత్కరించారు. ఆలయ పరిసరాలను శరత్ చంద్రాయన్ కుటుంబ సభ్యులను ఆసక్తిగా తిలకించారు. ఆలయ చరిత్రను ఆలయ సిబ్బంది శరత్ చంద్రాయన్ కుటుంబ సభ్యులకు వివరించారు.

## ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిపైన పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

**రామాయంపేట, జూన్ 23, ప్రభాతవార్త :**

నిన్నటి రోజున హుజురాబాద్ నియోజకవర్గంలో ఒక ముదిరాజ్ జి.ఎస్.ఆర్. యూట్యూబ్ ఛానల్ పాత్రికేయుడిపైన ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి దాడిచేసి, కులం పేరుతో మీముదిరాజ్‌లు అందరూ కలిపి ఏమి చేస్తారు అని విచ్చలవిడిగా కాళ్లతో తన్ని గాయపరిచి మీ ముదిరాజులకు దమ్మున్నచో నన్ను ముట్టుకొని చూడండి అంటూ దుర్భాషలాడి గాయపరిచినందుకు గాను ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల పోలీస్ కార్యాలయాలలో పాడి కౌశిక్‌రెడ్డి పైన ఫిర్యాదు చేసినట్లు ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు పుట్టి రాజు తెలిపారు. అలాగే సీఎం కేసీఆర్ పాడి కౌశిక్‌రెడ్డిపైన క్రమశిక్షణ చర్యలు తీసుకొని పదవినుండి, పార్టీ నుండి బహిష్కరించాలని, లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 65 లక్షల మంది ముదరాజులు రోడ్లపైకి వచ్చి, రోడ్లను దిగ్బంధం చేసి, పరిపాలనను స్తంభింప చేస్తామని ఘుటుగా హెచ్చరించారు. పాడి కౌశిక్‌రెడ్డి డౌన్‌డౌన్ అంటూ వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జిలు జాల సాయిబాబా, పోచమ్మల అశ్విని శ్రీనివాస్, గుడాల దిలీప్, బండి గిరి, పుట్టి శ్రీను, గొల్పర్తి యూత్ ప్రెసిడెంట్ రాజుతో పాటు ముదిరాజ్ సభ్యులు పెద్ద ఎత్తున హజరయ్యారు.

### ఎల్‌ఓసి అందజేసిన మాజీ కౌన్సిలర్

**జహీరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** పేదల ఆనారోగ్యానికి గురైతే మెరుగైన చికిత్స అందుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని మాజీ కౌన్సిలర్, బిఆర్ఎస్ నాయకులు నామ రవికిరణ్ సూచించారు. జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని చిన్న హైద్రాబాద్ గ్రామానికి చెందిన రామ్‌రెడ్డి అనారోగ్యంతో అవస్థలు పడుతున్నట్లు తెలుసుకున్న నామ రవికిరణ్ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి 1 లక్ష 50వేల రూపాయలు మంజూరు అయ్యేలా చొరవ తీసుకున్నారు. మంజూరైన ఎల్‌ఓసిని శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులకు అందచేవారు. కార్యక్రమంలో చిన్న హైద్రాబాద్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాండు ముదిరాజ్, నాయకులు అరవింద్, మచ్చేందర్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

# పేదల భూములను కార్పోరేట్‌లకు కట్టబెడుతున్న సిఎం కెసిఆర్

**భూనిర్వాసితులకు కాంగ్రెస్ అండగా ఉండి పోరాటం చేస్తుంది : ఎమ్మెల్సీజీవన్‌రెడ్డి**

**వర్గల్, జూన్ 23 (ప్రభాతవార్త):** పచ్చని పేదల భూములను కార్పోరేట్‌లకు కట్టబెట్టి సిఎం కెసిఆర్ సొమ్ము చేసుకుంటున్నట్లు ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి విమర్శించారు. 2013 చట్టం వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎంపిటిసి యాదయ్య ఆధ్వర్యంలో ఆందోళన చేస్తున్న వర్గల్ మండలంలోని అవుసులోనిపల్లి, రామక్కపేట, నగరంతండా నిర్వాసితులకు శుక్రవారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, కాంగ్రెస్ కిసాన్‌సెల్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి, పిసిసి కార్యదర్శి ప్రమోద్‌కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డిలు మద్దతు తెలిపారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ గత యుపిఎ కాంగ్రెస్ ప్రభు త్వ హయాంలో పేదలకు ప్రభుత్వ భూములు పంచగా నేడు పచ్చని పంటలు పండే భూములను ప్రభుత్వం లాక్కొ ని వారిని నిరాశ్రయులు చేయడం చట్టవిరుద్దమని, అనైతికమని స్పష్టం చేశారు. దివంగత వైఎస్ఆర్ హయాంలో ఉమ్మడి మెదక్ జిల్లాలో 24 లక్షల ఎకరాల ప్రభుత్వ భూములు పంచగా వాటిపై సిఎం కెసిఆర్ కన్ను పడిందని ఎద్దేవ చేశారు. గజ్వే ల్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నట్లు పేర్కొంటున్న సిఎం కెసిఆర్ అమరుల ఆకాంక్షకు భిన్నంగా పేదలను మరింత నిరుపేదలను చేసి నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ అనుబంధ పరిశ్రమల ఏర్పాటు పేరిట వర్గల్ ప్రాంతంలో సుమారు 1500 ఎకరాలు సేకరించి తన అనుచరులకు కట్టబెడుతున్నట్లు విమర్శించారు. అయితే భూములలోకి ఎవరిని అడుగు పెట్టనివ్వద్దని నాలుగు నెలల అనంతరం వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వంలో తిరిగి వారి భూములను అప్పగిస్తామని స్పష్టం చేశారు. రైతులను హరిగోస పెట్టిన ఏ ప్రభుత్వం కొనసాగలేదని, రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం సైతం భూసేకరణ పేరిట ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీల స్థలాలు లాక్కుంటున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫామౌజ్‌ల పేరిట సిఎం కెసిఆర్ కుటుంబం వేల ఎకరాలు కొనుగోలు చేయగా పేద ప్రజలకు మాత్రం రూ.10 లక్షలలోపు ఇస్తూ ఆ కుటుంబాలను హరిగోస పెడుతున్నట్లు చెప్పారు. రెవెన్యూ, పోలీసు అధికారుల అండతో చట్ట విరుద్దంగా ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టి పొట్ట గొడుతున్నట్లు తెలిపారు. భూమి లేని పేదలకు మూడు ఎకరాల భూమి పంపిణీ చేస్తామని హామీ ఇచ్చిన కెసిఆర్ ఉన్నపలంగా పేదల భూములను లాక్కుంటున్నట్లు పేర్కొన్నారు. అభివృద్ధి పేరిట రాష్ట్రాన్ని కెసిఆర్ అప్పులపాలు చేయగా వారి కుటుంబాలు మాత్రం లక్షల కోట్లు సంపాదిస్తున్నట్లు చెప్పారు. భూనిర్వాసితులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. పిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి, లీగల్‌సెల్ నేత గోపాల్‌రావు, మాజీ జెడ్‌పిటిసి ప్రభుదాస్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సందీప్‌రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి, మాజీ ఎంపిపి మోహన్, వివిధ మండలాల బాధ్యులు మల్లారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీని వాస్‌గుప్త, భాస్కర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, నేతలు సదానందరెడ్డి, వెంకటేష్, సుల్తాన్, ప్రవీణ్‌గౌడ్,రామచంద్రాగౌడ్, బాల్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, పార్టీబిసిసెల్ అధ్యక్షుడు కిషన్‌గౌడ్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం : దేవిరవీందర్



మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న దేవీరవీందర్

**వర్షాకాలం దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**కొండపాక, జూన్ 23, ప్రభాతవార్త :** ప్రజాప్రతినిధులు, అధికారులు పరస్పర అవగాహనతో ప్రజల సమస్యలను పరిష్కరించడానికే మనం ఉన్నామని ఎంపిపి ఉపాధ్యక్షుడు దేవి రవీందర్ అన్నారు. శుక్రవారం కొండపాక రైతు వేదికలో ఎంపిపి ఉపాధ్యక్షుడు దేవి రవీందర్ ఆధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు మొదలైనవి కాబట్టి విద్యుత్ శాఖ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా అడ్డుగా ఉన్న చెట్లను ముందుగానే గుర్తించి వాటి కొమ్మలను తొలగించాలన్నారు. కుక్క కాటు ఇంజెక్షన్‌లు (అంటి రాబిస్) పిహెచ్‌సిలల్లో అందుబాటులో ఉంచాలని కుకునూరుపల్లి, కొండపాక డాక్టర్లను కోరారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి గజ్వేల్ నియోజక్గవర్గనికి సీఎం కేసీఆర్‌కు మంచి పేరు వచ్చెల కృషి చేద్దామన్నారు. ఎమైన సమస్యలుంటే ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకుందామని తెలిపారు. అధికారులు ప్రజలకు జవాబుదారిగా ఉండాలని ఎంపిటిసిల మండల ఫోరం అధ్యక్షుడు చింతల సాయిబాబా అన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో పని చేసిన బిల్లులు రావడం లేదని సిర్సనగండ్ల సర్పంచ్ గూడెపు లక్ష్మారెడ్డి సభ దృష్టికి తీసుకెళ్లారు. మహారాష్ట్ర నుండి రైతులు వచ్చి ఇక్కడ నిర్మించిన రైతు వేదికలు బాగున్నాయని కితాబిచ్చినట్లు ఎఇ ప్రియదర్శిని తెలిపారు. అంతకు ముందు వివిధ శాఖల అధికారులు వారి నివేదికలను చదివి వినిపించారు. పదవ తరగతి పరీక్షల్లో వందకు వంద శాతం విద్యార్థులు ఉత్తీర్ణులు కాడానికి కృషి చేసిన ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డిని, దమ్మక్కపల్లి గ్రామానికి బెస్ట్ అవార్డు తెచ్చినందుకు సర్పంచ్ మల్లేశంను, దేశ స్థాయిలో ఎన్‌క్వాస్ అవార్డును అందుకున్న కుకునూరుపల్లి పిహెచ్‌సి డాక్టర్ బల్‌బీర్ సింగ్‌ను అభినందిస్తు, వారు చేసిన కృషికి వైస్ ఎంపిపి కృతజ్ఞతలు తెలిపారు. అవార్డులు, ప్రశంసలు ఆయా గ్రామాలకే కాకుండా మండలనికి కుడా మంచి పేరును తెస్తాయన్నారు. కార్యక్రమంలో కొండపాక, కుకునూరుపల్లి తహసీల్దార్‌లు రామేశ్వర్, అశాజ్యోతి, ఎంపిడిఒ రాంరెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.





విలేఖరులతో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోదావరి అంజిరెడ్డి దృశ్యం

## సిఎం కేసిఆర్ హామీలు ఎన్నికల స్టంట్

**-డబుల్ ఇళ్లు ఇప్పటి వరకు ఎంత మందికి ఇచ్చారో చెప్పాలి**

**-మళ్లీ గెలిపిస్తేనే మెట్రో లైన్ అనడం మోసగించడమే**

**-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గోదావిరి అంజిరెడ్డి ఫైర్**

**రామచంద్రాపురం, జూన్ 23, ప్రభాతవార్త:** సిఎం చంద్రశేఖర్‌రావు గురువారం పటాన్‌చెరు నియోజకవర్గ పర్యటన ఎన్నికల ప్రచార సభను తల పించిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గోదావరి అంజిరెడ్డి విమర్శించారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పార్టీ నాయకులతో కలిసి మాట్లాడుతూ ప్రభుత్వ తీరుపై ఫైర్ అయ్యారు. ఇప్పటి వరకు డబుల్ బెడ్‌రూం ఎంత మంది పేదలకు పంపిణి చేశారో ప్రకటించాలని డిమాండ్ చేశారు. మళ్లీ గెలిపిస్తేనే పటాన్‌చెరుకు మెట్రో లైన్ నిర్మాణం చేస్తామనడం ప్రజలను మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. ఎన్నికలు వస్తేనే ముఖ్య మంత్రికి పటాన్‌చెరు గుర్తుకు వచ్చేలా ఉందని మండిపడ్డారు. గత 9 ఏండ్లలో సిఎం కేసిఆర్ ఎన్ని మార్లు పటాన్‌చెరు వచ్చారో బిఆర్ఎస్ నేతలు ప్రజలకు సమాదానం చెప్పాలన్నారు. కొల్లూర్‌లో డబుల్ ఇండ్ల నిర్మాణం పూర్తయినా ఇంత వరకు ఎందుకు పంపిణి చేయలేదో ప్రకటించాలన్నారు. నియోజక వర్గంలో నిర్మించిన 15వేల డబుల్ ఇండ్లలో నియోజకవర్గానికి చెందిన 2వేల మందికే ఇండ్లు కేటాయిస్తామనడం విడ్డూరంగా ఉందని దుయ్య బట్టారు. రద్దీ ప్రాంతమైన పటాన్‌చెరుకు ఇంత వరకు మెట్రో లైన్‌ను ఎందుకు నిర్మించలేదని, ఇప్పుడెందుకు గుర్తుకు వచ్చిందో తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రామచంద్రాపురం పట్టణ ప్రధాన కార్యదర్శి బలరాం, నాయకులు భూపాల్‌రెడ్డి, మల్లేష్, రాజు, కృష్ణారెడ్డి, నాగిరెడ్డి పాల్గొన్నారు.

## భవిష్యత్‌లో సిద్దిపేటను దేశంలోనే మొదటి స్థానంలో నిలపుతాం

**టిఎన్జీవోల జిల్లా అధ్యక్ష, కార్యదర్శి పరమేశ్వర్, విక్రమ్‌రెడ్డి**



విలేకరులతో మాట్లాడుతున్న టిఎన్జీవోల నాయకులు

**సిద్దిపేట రూరల్, జూన్ 23, ప్రభాతవార్త :** పిఆర్‌సి, మిగిలి ఉన్న జీవోలు, పెండింగ్‌లో ఉన్న డిఎను ప్రభుత్వం ప్రకటించినందులకు జిల్లా టిఎన్జీవోల అధ్యక్షులు గ్యాదరి పరమే శ్వర్, కార్యదర్శి కొమాండ్ల విక్రమ్‌రెడ్డిలు సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావులకు కృతజ్ఞత లు తెలిపారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన అమవీరుల దినోత్సవంలో తెలంగాణ ఉద్య మంలో ఉద్యోగులు చేసినటువంటి ఉద్యమాన్ని సిఎం గుర్తు చేయడం సంతోషంగా ఉందన్నారు. చనిపోయిన ఉద్యోగుల దహన సంస్కారాల ఖర్చు రూ.20 వేలను రూ.30 వేలకు ప్రకటించడం అలాగే అలవెన్స్‌లు పెంచడం పట్ల హర్షించదగ్గ విషయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల శ్రేయస్సు కోసం కృతనిశ్చయంతో పని చేస్తుందన్నారు. జిల్లాలో 21 రోజుల పాటు నిర్వహించిన దశాబ్ధి ఉత్సవాలను అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు. జిల్లాను అన్నిరంగాలలో అభివృద్ధి చేయడానికి ఉద్యోగులు ముందువరసలో ఉండి పని చేస్తున్నారని తెలిపారు. జిల్లా ఉద్యోగులు మంత్రి హరీష్ రావు, జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్ సూచనలు ఆదేశాల మేరకు పని చేస్తూ అనేక రంగాలలో బహుమతులు సాధించడం పట్ల వారు కృతజ్ఞతలు తెలి పారు. భవిష్యత్‌లో జిల్లాను అన్ని రంగాలలో దేశంలోనే మొదటి స్థానంలో నిలపడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు.

## సీఎం కేసీఆర్ ఆశీస్సులతో అభివృద్ధిలో అగ్రగామిగా పటాన్‌చెరువు

**హామీల అమలుకు త్వరితగతిన చర్యలు**

**సభకు తరలివచ్చిన కార్యకర్తలకు పాదాభివందనం : ఎమ్మెల్యే**



విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరువు, జూన్ 23, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో పటాన్‌చెరువు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం పటాన్‌చెరువు పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన మాట్లాడారు. పటాన్‌చెరువు పట్టణంలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి శంకుస్థాపన కార్యక్రమానికి సీఎం వస్తున్నారని తెలిసిన మూడు రోజుల్లోనే గ్రామ గ్రామాన నుండి సభను విజయవంతం చేసిన ప్రతి కార్యకర్త, నాయకుడికి శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలిపారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన ప్రధాన హామీల అమలుపై శుక్రవారం ఉదయం రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావుతో చర్చించడం జరిగిందని, శరవేగంగా హామీలను అమలు చేయబోతున్నట్లు మంత్రి తెలిపారని పేర్కొన్నారు. పటాన్‌చెరువు నియోజకవర్గంపై సీఎం కేసీఆర్‌కు సంపూర్ణ అవగాహన ఉందని, ఇందుకు అనుగుణంగా నియోజకవర్గ అభివృద్ధికి 128 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారని తెలిపారు. నిధుల మంజూరు సంపూర్ణ సహకారం అందించిన రాష్ట్ర మంత్రులు కేటీఆర్, హరీష్‌రావులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పటాన్‌చెరువు నియోజకవర్గాన్ని అభివృద్ధికి చిరునామాగా తీర్చిదిద్దుతున్నారన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిని ప్రజలు ఆశీర్వదించాలని సీఎం కేసీఆర్ వేలాది మంది ప్రజల సమక్షంలో ప్రకటించడం, నియోజకవర్గ ప్రజలకు ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. లక్ష మెజారిటీతో ఎమ్మెల్యేగా మహిపాల్‌రెడ్డిని గెలిపించుకుంటామని తెలిపారు. అనంతరం నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, పటాన్‌చెరువు ఏఎంసీ చైర్మన్ విజయ్‌కుమార్, ఎంపిపి దేవానందం, జడ్పీటిసిలు సుధాకర్‌రెడ్డి, కుమార్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, కార్పొరేటర్లు కుమార్ యాదవ్, పుష్ప నగేష్, సీనియర్ నాయకులు ఆదర్శ్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజయ్య, మాజీ ఎంపిపి యాదగిరి యాదవ్ పాల్గొన్నారు.

## కార్మికులకు కనీస వేత్తనాలు అమలు చేయాలి

**పటాన్‌చెరువు, జూన్ 23, ప్రభాతవార్త:**

కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని పారగాన్ పరిశ్రమ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టు లేబర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. పారగాన్ పరిశ్రమపై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేస్తూ శుక్రవారం జిల్లా ఏసీఎల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ పటాన్‌చెరువు పారిశ్రామిక ప్రాంతంలోని పారగాన్ యూనిట్-2 పరిశ్రమలో కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడంలో యజమాన్యం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. అదేవిధంగా సెక్యూరిటీ గార్డ్స్‌కు చట్ట ప్రకారము వేతనాలు చెల్లించని ప్రవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలను రద్దు చేయాలన్నారు. పారగాన్ యూనిట్-2 పరిశ్రమలో గత అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడంలేదని, ఏఎస్ఐ, పీఎఫ్, సెలవులు లాంటి చట్టాలను అమలు చేయడం లేదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేల ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహిళలకు ప్రస్తుతి సెలవులు మరియు వేతనంతో కూడిన సెలవులు, క్యాంటీన్ మరియు ఇతర సమస్యలను పరిష్కరించాలనా న్నారు. సెక్యూరిటీ, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్మికులు శివరాజ్, అశోక్, శివరాజ్, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.



ఏసీఎల్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

### ఘనంగా అంతర్జాతీయ ఒలంపిక్ దినోత్సవం





ఒలంపిక్ రన్‌ను ప్రారంభిస్తున్న నాయకులు

**సంగారెడ్డి మున్సిపాలిటి 23,ప్రభాతవార్త:**

37వ అంతర్జాతీయ ఒలంపిక్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం సంగారెడ్డి పట్టణంలో సంగారెడ్డిజిల్లా ఒలంపిక్ స్టీరింగ్ కమీటి మరియు జిల్లా క్రీడలశాఖ ఆధ్వర్యంలో రెండు కిలోమీటర్ల ఒలంపిక్ రన్ నిర్వహించారు.ఈకార్యాక్రమంఆనికి రాష్ట్రచేనేత అబివృద్ధి సంస్థ చైర్మెన్ చింతా ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరై ఒలింపక్ చార్చ్ వెలిగించి టుకెరన్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో డిసిసిబి మైస్ చైర్మేన్ పట్నం మాణిఖ్యం,జిల్లా ఒలంపిక్ అసోసియోషన్ చైర్మెన్ చంద్రశేఖర్, కన్వీనర్ హరికిషన్, కో కన్వీనర్‌లు జి.వెంకటేశం,ఎం.డి.జావిద్‌అలీ, హనుమంతుగౌడ్, జిల్లా క్రీడ అభివృద్ధిశాఖ అధికారి రామచంద్ర,నాయకులు పులి మామిడిరాజు, విజేందర్‌రెడ్డి, రామప్ప,కొండాపురం జగన్, బీరయ్యాయాదవ్, దశరథ, వెంకటేశ్వర్లు, పిఇటిలు,వివిద పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.



శ్రీశైలంయాదవ్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

## జిల్లా పశుగణాభివృద్ధి శాఖ డైరక్టర్‌గా రెండోసారి శ్రీశైలంయాదవ్ నియామకం

**నర్సాపూర్, జూన్ 23, ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన మాచునూరి శ్రీశైలంయాదవ్ ఉమ్మడి మెదక్ జిల్లా పశుగణాభివృద్ధి శాఖ డైరక్టర్‌గా రెండవసారి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనను కాంగ్రెస్ పార్టీ నాయకులు, యాదవ సంఘం నాయకులు శాలూవాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశుగణాభివృద్ధి శాఖ డైరక్టర్‌గా శ్రీశైలంయాదవ్ పశువుల అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. అంతేగాక పశువుల పెంపకంపై రైతులకు, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, నాయకులు ఆంజనేయులు గౌడ్, సోమన్నగారి రవీందర్‌రెడ్డి, మండలఅధ్యక్షుడు మల్లేషం, నాయకులు శ్రీనివాస్‌గుప్త, హకీం, ఎంపిపి సురేశ్‌నాయక్, ఉప సర్పంచ్‌ల ఫోరం మండలఅధ్యక్షుడు అశోక్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, బ్లాక్‌అధ్యక్షులు రిజ్వాన్, నాయకులు రాధాకృష్ణాగౌడ్, శ్రీశైలంయాదవ్, రశీద్, మల్లేష్ యాదవ్, యువజన కాంగ్రెస్‌నాయకులు మణిదీప్, నాయకులు కిష్టయ్య, ఆనంద్, నర్సింలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా బలిదాన్ దివస్



శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బిజెపి నాయకులు

**నర్సాపూర్, జూన్ 23 ప్రభాతవార్త:** కాశ్మీర్‌ను భారతదేశంలో కలపడం కోసం ప్రాణాలర్పించిన శ్యామ్‌ప్రసాద్‌ముఖర్జీ బలిదాన్ దివస్‌ను బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు నీరుడి చంద్రయ్య, పార్లమెంట్ విస్తారక్ రుషి, అసెంబ్లీ విస్తారక్ శ్రీకాంత్, నర్సాపూర్ పట్టణ యువమోర్చా అధ్యక్షులు ప్రేమ్‌కుమార్ యాదవ్, పట్టణ ఎస్సీ మోర్చా అధ్యక్షులు కుమార్, బిజెవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి మహేందర్‌గౌడ్, రుస్తుంపేట శక్తి కేంద్రం ఇంచార్జీ శ్రీకాంత్, రామ్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల అందజేత

**నిజాంపేట, జూన్ 23, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పలు గ్రామాలకుచెందిన లబ్దిదారులకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను శుక్రవారం జడ్పీటీసీ పంజా విజయ్‌కుమార్ అందజేశారు. మండల కేంద్రానికి చెందిన లక్ష్మికి రూ.90 వేలు, స్రవంతికి రూ.18వేలు, ప్రవీణ్‌కు రూ.23వేలు, సిద్దరాములుకు రూ.42 వేలు, ఫర్జానాబేగంకు రూ.20 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో చల్మెడ సర్పంచ్ నరసింహారెడ్డి, నార్లాపూర్ ఎంపీటీసీ రాజిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు జిపి స్వామి, జల పోచయ్య, నాగరాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## 89వ రోజుకు చేరిన రెవెన్యూ డివిజన్ దీక్షలు



రిలేదీక్షలో కూర్చున్న హిందూజారెడ్డి, శ్రీశైలంయాదవ్

**రామాయంపేట, జూన్ 23,ప్రభాతవార్త:** రామాయంపేటను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని చేస్తున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారం నాటికి 89వ రోజుకు చేరుకున్నాయి. దీక్షకు మద్దతుగా నేడు వైయస్సార్‌టిపి రాష్ట్ర యువజన అధ్యక్షురాలు గడ్డం హిందూజారెడ్డి, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘ నాయకుడు కురుమ శ్రీశైలం యాదవ్ మద్దతు తెలిపారు. ఈసందర్బంగా వారు జేఏసీ నాయకులతో కలసి మాట్లాడుతూ రామాయంపేటను రెవెన్యూ డివిజన్ చేయాలని ప్రజలు చేస్తున్న పోరాటానికి మేము మద్దతు మాత్రమే తెలియజేస్తున్నామన్నారు. 89 రోజులుగా దీక్షలు చేస్తున్నప్పటికీ స్థానిక నాయకులు, ఎమ్మెల్యే స్పందించకపోవడంపై మండిపడ్డారు. ఇకనైనా కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పటాన్ చెరువులాగానే రామాయంపేటను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేస్తున్నానని ఉత్తర్వులు జారీ చేయించాలన్నారు. లేనిపక్షంలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘం నాయకులను రామాయంపేటకు తీసుకువచ్చి రోడ్లను దిగ్బంధం చేస్తానని, పరిపాలనను అస్తవ్యస్తము చేస్తానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ మండలంలో 'ఇంటింటికి బిజెపి'



కేంద్ర పథకాలను వివరిస్తున్న వాల్దాస్ మల్లేష్‌గౌడ్

**నర్సాపూర్, జూన్ 23, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలయజేయడం కోసం ఇంటింటికి బిజెపి అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్ అన్నారు. సీతారాంపూర్, పెద్ద చింతకుంట తదితర గ్రామాల్లో పర్యటించి ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రజలకు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు. ఈ సందర్భంగా మల్లేష్‌గౌడ్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందన్నారు. రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఎవ్వరు నమ్మరని అన్నారు. సిఎం కెసిఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ అమలు చేయలేదని చెప్పారు. రానున్న ఎన్నికల్లో బిజెపి విజయంసాధించి రాష్ట్రంలో అధికారం చేపడుతుందన్నా ధీమాను వాల్దాస్ మల్లేష్‌గౌడ్ వ్యక్తం చేశారు,.. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా మండల ప్రధాన కార్యదర్శి మాధవి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నగేశ్‌గౌడ్, బూత్ అధ్యక్షుడు మల్లేష్, శక్తి కేంద్రం ఇంచార్జీ శ్రీకాంత్‌చారి, మన్‌కీబాత్ ప్రముఖ్ మధు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడితే... కంచుకోట కాంగ్రెస్‌దేనా...!

-షాద్‌నగర్ గడ్డపై ఈసారి జెండా ఎగరాలి అంటున్న రేవంత్‌రెడ్డి...
- పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలకు అప్పగింత...
- కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీలో చేరికపై ప్రత్యేక నిఘా పెట్టిన వీర్లపల్లిశంకర్...
- షాద్‌నగర్ కాంగ్రెస్‌కు రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం



కాంగ్రెస్ పార్టీ జెండా, గుర్తు.

**షాద్‌నగర్, జూన్ 23, (ప్రభాతవార్త) :**

ప్రస్తుత తరుణంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ స్పీడ్ పెంచి ప్రత్యార్థులకు మింగుడు పడకుండా చేస్తుంది... ముఖ్యంగా కర్ణాటక ఎన్నికల్లో విజయ ధూంధుభి మ్రోగించడంతో రాష్ట్రంలో దూకుడు మరింత పెరిగిందని పలువురు రాజకీయ నిపుణులు విశ్లేషించుకుంటున్నారు. ఇక షాద్‌నగర్ నియోజకవర్గం విషయానికి వస్తే... గత ఏడాది రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర, ఈ ఏడాది రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు చేపట్టిన హత్ హత్ జోడో యాత్ర, గత నెలలో బట్టి విక్రమార్క నిర్వహించిన పీపుల్స్ పాదయాత్రలతో నియోజకవర్గంలో సహితం కాంగ్రెస్ పార్టీలో కొత్త జోష్ వచ్చింది. రాష్ట్రంలో పార్టీ స్పీడ్ పెంచడంతో నియోజకవర్గంలో ఆ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ చాప కింద నీరులా పార్టీకి బలాన్ని, బలగాన్ని పెంచుకుంటూ పార్టీలో చేరికలపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు స్పష్టం అవుతుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నూతన గ్రామ కమిటీలు వేసుకుంటూ పార్టీని పటిష్ట స్థితికి తీసుకువచ్చే పనిలో కాంగ్రెస్ నాయకులు నిమగ్నమయ్యారు.

**కష్టపడితే... కంచుకోట కాంగ్రెస్‌దే...!**

ఎన్నో ఏళ్లుగా షాద్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి కంచుకోటలా నిలిచిందని కొంచెం కష్టపడితే కంచుకోట మళ్లీ కాంగ్రెస్‌దే అంటున్నారు ఆ పార్టీ పెద్దలు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం గత రెండు పర్యాయాలు బీఆర్ఎస్ పార్టీ షాద్‌నగర్‌ను చేజిక్కించుకుంది. ఎమ్మెల్యేగా గెలుపొందిన అంజయ్యయాదవ్ కాంగ్రెస్ కంచుకోటకు బ్రేక్ వేసి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని పటిష్టమైన స్థితిలో నిలబెట్టారు. ఇక అదే సమయంలో కాంగ్రెస్‌కు అండగా నిలవాల్సిన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, చాలా మంది ముఖ్య నాయకులు కాలక్రమేనా తల్లిలాంటి కాంగ్రెస్ పార్టీని వదిలి బీఆర్ఎస్ గూటికి చేరుకున్నారు. కాంగ్రెస్ పార్టీ క్రమంగా నియోజకవర్గంలో తన పట్టును కోల్పోయి సరైనా నాయకత్వం కోసం ఎదురుచూస్తున్న తరుణంలో గత ఎన్నికల అనంతరం వీర్లపల్లి శంకర్ సొంత గూటికి చేరుకొని పార్టీ పటిష్టతకు తన వంతుగా కృషి చేస్తూ నేడు షాద్‌నగర్ గడ్డపై మళ్లీ కాంగ్రెస్ జెండా ఎగరవేసే విధంగా పటిష్ట స్థితికి తీసుకువచ్చారు.

**- షాద్‌నగర్ కాంగ్రెస్‌కు రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం**

ఇటీవల షాద్‌నగర్ నియోజకవర్గంలోని జిల్లెడ్ చౌదరిగూడ, కొందుర్గు మండలాలకు చెందిన కొంత మంది ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరే క్రమంలో నియోజకవర్గ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్ వారిని హైదరాబాద్‌లోని టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వద్దకు తీసుకెళ్లి ఆయన సమక్షంలో పార్టీ కండువా కప్పించి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి వీర్లపల్లి శంకర్‌కు దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్‌కు కంచుకోట అయిన షాద్‌నగర్ గడ్డపై ఈ సారి పార్టీ జెండా ఎగిరేలా చూడాలని చెప్పారు. అదేవిధంగా నియోజకవర్గంలో పార్టీ పటిష్టత కోసం కార్యకర్తలందూ కలిసి కట్టుగా పనిచేయాలని, ప్రజల్లోకి పార్టీ సిద్దాంతాలను తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలపైనే ఉందని వారికి వివరించారు. రాష్ట్రంలో భవిష్యత్తు మనదేనని కొంచెం కష్టపడితే అధికారంలోకి వస్తామని కార్యకర్తలకు ధైర్యానిచ్చారు. రేవంత్‌రెడ్డి దిశానిర్దేశంలో నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఒక్కతాటి పైకి వచ్చే అవకాశం కనిపిస్తుంది. ఇదే జరిగితే అధికార బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కష్టమైన పరిస్థితి ఏర్పాడే అవకాశం లేకపోలేదు.

**చేరికలపై నిఘా : పెట్టిన వీర్లపల్లి శంకర్.**

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిశానిర్దేశంతో షాద్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్ పార్టీలోకి చేరికలపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు స్పష్టం అవుతుంది. గత కొంత కాలంగా ఇతర పార్టీలలో అసంతృప్తిగా ఉన్న నాయకులపై, కార్యకర్తలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు విశ్వసనీయ సమాచారం. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఎలాగైన కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేయాలన్న ధృఢనిచ్ఛయంతో చాప కింద నీరులా వీర్లపల్లి శంకర్ తన పని తాను చేసుకుంటుపోతున్నట్లు తెలుస్తుంది. వీర్లపల్లి శంకర్ చేపట్టిన ఆపరేషన్ ఆకార్ష్‌కు అధికార బీఆర్ఎస్, బీజేపీ పార్టీల్లో నుంచి ఏఏ నాయకులు, కార్యకర్తలు త్వరలో పార్టీ మారబోతున్నారో, నియోజకవర్గంలో రాబోయే రోజుల్లో ఎలాంటి రాజకీయ మార్పులు చోటు చేసుకుంటాయో మరికొన్ని రోజులు వేచిచూడాల్సిందే.



షాద్‌నగర్ నియోజకవర్గ కేంద్రం.

## రైతు సంక్షేమమే సిఎం కెసిఆర్ ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి

**పెద్దేముల్, జూన్ 23, ప్రభాతవార్త:**

రైతు సంక్షేమమే సిఎం కేసిఆర్ ప్రభుత్వ లక్ష్యమని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. జాతీయ ఆహార భద్రత పథకం ఎన్ఎఫ్ఎస్ ఎన్ స్కీములో భాగంగా పప్పు ధాన్యాల విస్తీర్ణం పెంచడం కోసం శుక్రవారం తాండూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చిరు సంచుల విత్తనాలను ఎమ్మెల్యే అందజేసారు. ఈ సందర్భంగా రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం రైతు భీమా, రైతుబంధు,ఉచిత విద్యుత్,పంటలకు గిట్టుబాటు ధర తదితర పథకాలను ప్రవేశ పెట్టిన ఘనత సిఎం కేసిఆర్ ప్రభుత్వానిదేనని అన్నారు. మండల వ్యవసాయ అధికారి నసీరుద్దిన్ మాట్లాడుతూ కంది పిఆర్‌టి 176,ఎల్‌బిజి, మినుములు బిజి 1 రకముల విత్తనాలను ఆయా రైతు వేదికలలో అందుబాటులో ఉంచామని, విత్తనాలు కావలసిన రైతులు పట్టా పాసుపుస్తకము, ఆదార్‌కార్డు జిరాక్స్‌లను తీసుకోని ఏఈఓలను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు ఏడిఏ రుద్రమూర్తి, యంపిటిసీల ఫోరం రాష్ట్ర ఉపాద్యాక్షుడు వెంకటేష్‌చారీ, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి, పెద్దేముల్ ఎప్ఎస్‌సిఎస్ చైర్మెన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి, కందనెల్లి సర్పంచ్ టి.మోహన్‌రెడ్డి, సీనియర్ నాయకులు కొమ్ము గోపాల్‌రెడ్డి, నరేష్‌రెడ్డి, శిబ్లి, మంచన్‌పల్లి రవి, సంగమేశ్వర్, బండమీదిపల్లి రమేష్, గాజీపూర్ సంగు, ఏఈఓ స్వాతి తదితరులు పాల్గొన్నారు.




చిరు సంచుల విత్తనాలను అందజేస్తున్న ఎమ్మెల్యే

## విద్యాశాఖ మంత్రిని కలిసిన వార్డు సభ్యుడు



సచివాలయంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని కలిసి పూల బోకే అందజేస్తున్న వార్డు సభ్యుడు చెన్నయ్య

**నందిగామ జూన్23,ప్రభాతవార్త :**

నందిగామ మండలం పిట్టెల గూడెం గ్రామానికి చెందిన 14వ వార్డు సభ్యుడు గంగిశెట్టి చెన్నయ్య విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డిని కలిశారు.కొత్తగా నిర్మించిన రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా మంత్రి సబితాఇంద్రా రెడ్డిని,రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ ఆలీని కలిసి పూల బోకేలు అందజేసినట్లు చెప్పారు.సిఎం కెసిఆర్ అత్యాధునిక వసతులతో నిర్మించిన సచివాలయం, అంబేద్కర్ విగ్రహం సందర్శకులను ఎంతో గానో ఆకట్టుకుంటున్నాయన్నారు.

## పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

**-కెవిపిఎస్, సిపిఎం ప్రజాసంఘాల డిమాండ్**



పెద్దేముల్‌లో బస్సు యాత్ర కరపత్రాన్ని విడుదల చేస్తున్న నాయకులు

**పెద్దేముల్, జూన్ 23, ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి రవి, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం పెద్దేముల్ మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ప్రజాసంఘాల అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు ఇండ్ల స్థలాలతో పాటు ఇంటి నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ. 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిజేపి ప్రభుత్వం అవాస్ యోజన పథకం కింద ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పి ప్రజలను మోసం చేసిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దళితులకు మూడు ఎకరాల భూమిని ఇస్తామని మోసం చేసిందని ఆరోపించారు.ప్రభుత్వ భూములలో అక్రమ సుద్ద తవ్వకాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని విన్నవించిన సంబందిత అధికారులు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాసంఘాల పోరాట వేదిక అధ్వర్యంలో నిర్వహిస్తున్న బస్సు యాత్ర కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ నెల 26న వికారాబాద్‌కు బస్సు యాత్ర చేరుకుంటుందని, అట్టి యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేవిపిఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు కే.గోపాల్ రాజు, సిపిఎం సిపిఐ నాయకులు లింగేష్, విజయకుమార్, అంజిలప్ప, పద్మమ్మ, లక్ష్మి, నాగప్ప పాల్గొన్నారు.

## సమాజ సేవల్లో పరిమళించిన ప్రతాపుడు..!

**-అయ్యప్పగుడి నిర్మాణానికి రూ.2లక్షల విరాళం**
**-మాజీ ఎమ్మెల్యేను సన్మానించిన ఆలయ కమిటీ**



నందిగామలో అయ్యప్ప గుడి నిర్మాణానికి విరాళం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి

**నందిగామ జూన్23,ప్రభాతవార్త :**

మృదు స్వభావి,జనం మేచ్చిన ,నచ్చిన రాజనీతి కోవిదుడు షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అటు రాజకీయాల్లో ఇటు ఆధ్యాత్మిక సేవ రంగాలలో దూసుకుపోతూ జనం హృదయాలలో తమదైన ముద్ర వేసుకున్నారు.నందిగామ మండల కేంద్రంలో నూతనంగా పునః నిర్మాణం చేపడుతున్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయానికి రూ.2లక్షలు విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ...లోక కళ్యాణం కోసం మానవ రూపంలో అవతరించిన మణికంఠుని ఆలయ నిర్మాణానికి తన వంతు ఉడుత భక్తిగా విరాళం ఇవ్వడం తమ కుటుంబీకుల పూర్వజన్మ సుకృతమన్నారు. భగవంతుని కృపా కటాక్షం అందరిపై ఉండాలని,అయ్యప్ప అందరిని చల్లంగా కాపాడాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేను ఆలయ కమిటీ ప్రత్యేక పూజలు చేసి శాలువాలతో సన్మానించి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వంకాలయ రాంరెడ్డి బంటారం సుదర్శన్ గౌడ్,ఎదిరే శ్రీకాంత్ గౌడ్,నారాయణ,మల్లేష్,తదితరులు ఉన్నారు.

## మాల్‌లో పోలీసుల ముమ్మర తనిఖీలు




మాల్ చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ జంగయ్య, సిబ్బంది

**యాచారం, జూన్ 23 ప్రభాతవార్త**

మండల పరిధిలోని మాల్ పట్టణ కేంద్రంలో గల చెక్‌పోస్టు వద్ద శుక్రవారం పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. బక్రీద్ పర్వదినం సందర్బంగా గోవులను తరలిస్తున్న నేపథ్యంలో హెడ్‌కానిస్టేబుల్ జంగయ్య, ఇద్దరు కానిస్టేబుళ్ల ఉదయం నుండి చెక్‌పోస్టు వద్ద వాహనాలను తనిఖీలు చేశారు. పాడి పశువుల రక్షణ కోసం పోలీసులు నిరంతరం తనిఖీలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఎవరైనా అక్రమంగా పశువులను తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించాలి

**-తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షుడు ఎర్రోళ్ల రాఘవేందర్**

**కడ్తాల్, జూన్ 23 ప్రభాతవార్త :** కడ్తాల్ మండల కేంద్రం శ్రీశైలం రహదారి కడ్తాల్ గ్రామము అల్మాస్‌పల్లి చౌరస్తాలో పిరమిడ్ కమాన్ వద్ద నీటి కాలువ ఉప్పరాషికుంటలోనికి వెళ్లే నీటిమార్గం మొత్తం మూసుకునిపోయి చెత్త చెదారం, వ్యర్థ పదార్థాలు అందులో పడి మురుగునీటి గుంతగా తయారైంది. దీనివలన మురుగు వాసన వాహనదారులకు, బాటసారులకు ఇబ్బందులు కలుగజేస్తుంది. ఈగలు, దోమలు పురుగుల బెడద వలన ప్రజలు అనారోగ్యానికి గురి కావడంతో పాటుగా చెరువులోనికి నీరు ప్రవేశించకుండా ఉన్నది. అలాగే ఈ గుంతలో గతంలో కొంతమంది వృద్ధులు, విద్యార్థులు, చిన్నపిల్లలు పడి గాయాలయ్యారన్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నాయి. పాఠశాలలు కూడా ప్రారంభించడం జరిగింది. కావున పై సంబంధిత విషయంపై సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు సమస్యను పరిష్కరించగలరని ఈ విషయం ఎన్నోమార్లు కూడా వారి దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేకపోయిందని ప్రజలు వాపోతున్నారు.కావున కడ్తాల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది సూపరింటెండెంట్ పివి లక్ష్మికి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ యువజన సంఘాల ఐక్య వేదిక అధ్యక్షులు ఎర్రోళ్ల రాఘవేందర్, తుప్పరి వెంకటేష్, క్యామ మహేష్, రవి, రాజునాయక్, విద్యార్థులు, యువకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



మండల అధికారికి వినతి పత్రం అందజేస్తున్న ఎర్రోళ్ల రాఘవేందర్

## అమరుల కుటుంబాలను ఆదుకోవాలి: ఎంపిపి

**ఘట్‌కేసర్, జూన్ 23, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు త్యాగం చేసిన అమరుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఎంపి పి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో అమరుల స్థూపం ఏర్పాటు చేసి అధికారులు, ప్రజాప్రతినిధులు నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో ముగింపురోజు అమరుల సంస్మరణ దినంలో తెలంగాణ సిద్దాంతకర్త స్వర్గీయ ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ చిత్రపటానికి ఎంపిపి సుదర్శన్‌రెడ్డి పూలమాల వేసి అమరుల స్థూపానికి నివాళులు అర్పించారు. జోహార్ అమరవీరులకు అంటూ నినాదాలు చేశారు. అనంతరం సమావేశపుహాలులో ప్రాణత్యాగాలు చేసిన అమరులకు రెండు నిముషాలు మౌనం పాటించి సంతాపం తెలిపి అమరుల సంస్మరణ తీర్మాణాన్ని ఆమోదించారు. ఈసందర్బంగా ఎంపిపి మాట్లాడుతూ 1969 తెలంగాణ మొదటి దశ ఉద్యమంలో 370 మంది, రెండోదశ ఉద్యమంలో 1,318 మంది అమరులు కాగా టీఆర్ఎస్ ప్రభుత్వం 530 మందిని మాత్రమే గుర్తించి మిగతా ప్రాణత్యాగాలు చేసిన అమరులను విస్మరించిందన్నారు. ప్రజలకు అవసరమైన ఉచిత విద్య, వైద్యం అందించాలని, ఉత్సవాల పేరుతో వందల కోట్ల రుపాయల ప్రజాధనం దుర్వినియోగం చేశారని ఆయన విమర్శించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ అరుణ, ఎంపిటీసీ సభ్యులు గట్టగల్ల రవి, నిరుడి రామారావు, కొమ్మిడి శోభారాణి, ఏఈ పల్లా వెంకట్‌రెడ్డి, మండల సిబ్బంది కుమార్, నరేశ్, మాజీ ఉపసర్పంచ్ కొమ్మిడి దామోదర్‌రెడ్డి, వార్డుసభ్యులు బెలె సురేశ్, నాయకులు బసవరాజుగౌడ్, జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదవిద్యార్థులను చదువులో ప్రోత్సహించాలి



ఘట్‌కేసర్ ఇడబ్ల్యుఎస్‌కాలనీ తెలుగుమీడియం పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్న మున్సిపల్ వైస్‌చైర్మన్ మాధవరెడ్డి

**ఘట్‌కేసర్, జూన్ 23, ప్రభాతవార్త:**

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులను ప్రోత్సహించాలని మున్సిపల్ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి పేర్కొన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఇడబ్ల్యుఎస్‌కాలనీలోని తెలుగు మీడియం పాఠశాలలో శుక్రవారం ఆయన సొంతఖర్చులతో 160 మంది విద్యార్థులకు దాదాపు 600 నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వైస్‌చైర్మన్ మాధవరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు నోట్ పుస్తకాలు అందించడం ద్వారా తల్లిదండ్రులకు ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. మంత్రి మల్లారెడ్డి చేపడుతున్న సామాజికసేవా కార్యక్రమాలకు అనుగుణంగా తాను కూడా విద్యార్థులకు, నిరుపేదలకు తన వంతు సేవలు అందిస్తున్నాని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ వార్డుసభ్యురాళ్ల దేవరకొండ పద్మ రాజాచారీ, అబ్బగోని మీనాఆనంద్‌గౌడ్, టీచర్లు అఖిల, హైమవతి, దేవి, నాయకులు వీరేశ్‌గుప్త, నజీర్, సుబ్బారావు, ఇక్బాల్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## బేడ బుడగ జంగాల బంధు పథకం రూపొందించాలి

**-గ్రేటర్ హైదరాబాద్ యూత్ అధ్యక్షుడు చదువుల రామస్వామి**

**శంషాబాద్ జూన్23,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలోని బేడ బుడగ జంగాల కులాల వారికి పది లక్షల రూపాయలు చొప్పున అందజేయాలని గ్రేటర్ హైదరాబాద్ బేడ బుడగ జంగాల సంఘం యువజన విభాగం అధ్యక్షుడు చదువుల రామస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో కళలను నమ్ముకుని జీవిస్తున్న నిజమైన కళాకారులు బేడ బుడగ జంగాల వారిని రాష్ట్రం ప్రభుత్వం వారిని గుర్తించి వారికోసం ప్రత్యేకంగా బేడ బుడగ జంగాల బంధు పథకాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.ఆర్థికంగా చితికిపోయి కులవృత్తులు అంతరించి పోతున్న తరుణంలో జీవనోపాధి లేక అనేక ఇబ్బందులు పడుతున్న వీరిని ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో చూసి ఆదుకోవాలని రామస్వామి డిమాండ్ చేశారు.గతంలో ఎస్సీల అభివృద్ధి కోసం ప్రకటించిన దళిత బంధు తరహాలో బేడ బుడగ జంగాల బంధు పథకాన్ని ప్రవేశపెట్టాలని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రతి కుటుంబం నుండి ఒకరికి ఈ పథకాన్ని అమలు చేసి ఆదుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ దీన్ని పరిశీలించి న్యాయం చేయాలని ఆయన కోరారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

**యాచారం, జూన్ 23 ప్రభాతవార్త**

మండల పరిధిలోని తాడిపర్తి గ్రామానికి చెందిన దార స్వరూప అనారోగ్యంతో భాదపడుతూ చికిత్స పొందడంతో ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నుండి రూ. 28 వేలు చెక్కు మంజూరైంది. శుక్రవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధితురాలికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ మద్దెల శశికళ, గ్రామశాఖ అధ్యక్షుడు బైకని మల్లేష్, పోలముని పాండు, ముప్పిడి సంజీవ, మల్లారి శ్రీనివాస్‌గౌడ్, పిడుగు శ్రీహరి, వెంకటయ్య, కొప్పు రాజు, జోగు సత్తయ్య, దార వెంకటమ్మ, సామ జంగయ్య, శ్రీలత, యాదమ్మ, సీనియర్ నాయకులు హరికిషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేస్తున్న నాయకులు


మాట్లాడుతున్న సల్ల శ్రీనివాస్

## దండోరా మహాసభను విజయవంతం చేయాలి

**గజ్వేల్, జూన్ 23(ప్రభాతవార్త):** దండోరా ఉద్యమంలో దళిత సంఘాల బిడ్డలు భాగస్వామ్యం కావాలని, జాతి భవిష్యత్తుకై ప్రతి ఒక్క మాదిగ బిడ్డ దండోరా ఉద్యమం నా జన్మ హక్కు అనే నినాదంతో ముందుకు రావాలని ఎంఈఎఫ్ మండల అధ్యక్షుడు సల్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 25న సిద్దిపేటలో కొత్త బస్టాండ్ ఎదురుగా శివం గార్డెన్‌లో జరిగే ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమావేశం నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరూ హాజరుకావాలన్నారు. ఎస్సీ వర్గీకరణ కొరకు పోరాటం చేయాలని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకు వచ్చేందుకే సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మందకృష్ణ మాదిగ సమావేశానికి విచ్చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి గ్రామ, మండల, జిల్లా స్థాయి నుండి దండోరా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంఈఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి చేబర్తి యాదగిరి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉప్పరిపల్లి నాగ భూషణం, ఉమ్మడి మెదక్ జిల్లా నాయకుడు తప్పెట్ల రమేష్, ఎమ్మార్పీఎస్ నాయకుడు ఎర్రోళ్ళ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదోడి రిజర్వేషన్ దోచుకోవడానికి సిగ్గుండాలి

**-ఎంఎస్‌పి రాష్ట్ర నాయకుడు మైస రాములు**


మాట్లాడుతున్న మైస రాములు

**గజ్వేల్, జూన్ 23 (ప్రభాతవార్త):** పేదోడి రిజర్వేషన్ దోచుకుతినడానికి సిగ్గుండాలని ఎంఎస్‌పి రాష్ట్ర నాయకుడు మైస రాములు మాదిగ ప్రభుత్వాన్ని విమర్శించారు. శుక్రవారం గజ్వేల్‌లోని మాదిగ ఉపకులాలైన ముష్టి కులస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగల జన్మహక్కుగా ఉన్న ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్‌లో చట్ట బద్ధత కల్పించే వరకు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఐక్యంగా ముందుకు సాగుతామన్నారు. అంబేద్కర్ సాధించిన షెడ్యూల్‌కులాల రిజర్వేషన్ ఫలాలు దళితుల్లోని అన్ని వర్గాలు అందిపుచ్చుకోవాల్సింది పోయి కేవలం ఒకే ఒక్క కులం మాత్రమే జనాభాను మించి అత్యధికంగా రిజర్వేషన్‌లు పొందడమంటే నిజంగా ఆటవిక చర్యే అవుతుందన్నారు. కూడు, గూడు లేక ఆరోగ్యానికి, అక్షరాలకు, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు, ఉపాధి అవకాశాలకు దూరంగా ఉంటూ దళితుల్లో ఇప్పటివరకు అత్యంత పేదవారిగా ఉంటూ సమాజం చేత అవమానాలకు గురవుతున్న ముష్టి కులస్తులకు న్యాయం జరగాలని అన్నారు. అంబేద్కర్ వాదాన్ని బలపరుస్తూ జనాభా ప్రాతిపదికన ఎవరి వాటా వారికి అందేలా వర్గీకరణను సమర్ధించి మాలల సమానత్వాన్ని కోరుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఈనెల 25న సిద్దిపేటని శివం గార్డెన్‌లో నిర్వహించే ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి అనుబంధ సభకు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలన్నారు.

## ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్‌పై జడ్జి ఆగ్రహం


మరుగుదొడ్లు పరిశీలిస్తున్న జడ్జి శివరంజిని

**హుస్నాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ, బాలికలు, బాలుర కళాశాలలతోపాటు డిగ్రీకళాశాలలోని మరుగుదొడ్లను హుస్నాబాద్ కోర్టు సీనియర్ సివిల్‌జడ్జి శివరంజిని ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. అపరిశుభ్రంగా ఉన్న మరుగుదొడ్లను చూసి కళాశాలలపై ప్రిన్సిపాల్‌లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు చదువుకునే మరుగుదొడ్లు ప్రతీ రోజు శుభ్రం చేయాలని అధ్యాపకులకు సూచించారు. మరోసారి ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని మరుగుదొడ్లు ఇదేవిధంగా ఉంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. మరుగుదొడ్ల నిర్వహణను సక్రమంగా చూడాలని, అవసరమైతే నూతన మరుగుదొడ్లు నిర్మించాలన్నారు.

## శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ బలిదాన ఫలితమే 370 ఆర్టికల్ రద్దు

**-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి**


శ్యామ్‌ప్రసాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**హుస్నాబాద్, జూన్ 23, ప్రభాతవార్త :** శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ బలిదాన ఫలితమే 370 ఆర్టికల్ రద్దు అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి కార్యక్రమాన్ని బిజెపి పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు ఆధ్వర్యంలో రాంగోపాల్‌రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సెంట్రల్ సెన్సార్ బోర్డు మెంబర్ లక్కిరెడ్డి తిరుమల, నాయకులు మహేందర్‌రెడ్డి, జనగామ వేణుగోపాల్‌రావు, చెక్కబండి విద్యాసాగర్‌రెడ్డి, తోట స్వరూప, రవి పాల్గొన్నారు.

**అక్కన్నపేటలో...**

శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా శుక్రవారం అక్కన్నపేటలో బిజెపి మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఆయన వర్ధంతి వేడుకను ఆ పార్టీ నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్టిమోర్చ జిల్లా అధ్యక్షుడు నునావత్ మోహన్‌నాయక్, నాయకులు దాసరి కృష్ణ, చెరుకు సంపత్, కళ్యాణ్‌విష్ణు, కర్ణకంటి విజయ్, సంజీవ్ పాల్గొన్నారు.

## విత్తన దుకాణాలను వ్యవసాయాధికారుల తనిఖీ

**మిరుదొడ్డి, జూన్ 23, ప్రభాతవార్త:** మండల పరిధిలో వ్యవసాయశాఖ, పోలీసుల ఆధ్వర్యంలో సంయుక్తంగా విత్తన దుకాణాలపై శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. దుబ్బాక సీఐ శ్రీధర్‌గౌడ్, వ్యవసాయ అధికారి మల్లేశంలు అగ్రో సేవా కేంద్రంలో తనిఖీలు నిర్వహించారు. విత్తన డీలర్లు విత్తన చట్టం ప్రకారం దుకాణాలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ అనుమతి ఉన్న విత్తనాలను మాత్రమే విక్రయించాలన్నారు. అధిక ధరలకు విత్తనాలు అమ్మితే చట్ట పరంగా చర్యలు తప్పవన్నారు. రైతులకు ఇచ్చే బిల్లుపై విధిగా సంతకం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈవో లోహిత్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


తనిఖీలు నిర్వహిస్తున్న వ్యవసాయ అధికారి మల్లేశం, దుబ్బాక సిఐ శ్రీధర్‌గౌడ్


కోహెడలో ఫర్టిలైజర్ దుకాణాన్ని తనిఖీ నిర్వహిస్తున్న ఎస్ఐ నరేందర్‌రెడ్డి


మర్కుక్‌లో ఫర్టిలైజర్ దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఎస్ఐ హరీష్‌గౌడ్, ఏఓ నాగేందర్‌రెడ్డి


అక్కన్నపేటలో ఫర్టిలైజర్ షాపులో విత్తనాలు పరిశీలిస్తున్న సీఐ ఎర్రల కిరణ్

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి/కోహెడ, జూన్ 23, ప్రభాతవార్త:**

జిల్లా పరిధిలోని దౌల్తాబాద్‌లో శుక్రవారం సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ పోలీసులు సీడ్స్, ఫర్టిలైజర్ షాప్‌లో తనిఖీలు నిర్వహించి కాలం చెల్లిన విత్తనాలు, పురుగు మందులు, విడి విత్తనాలు స్వాధీనం చేసుకున్నారు. సీపీ ఆదేశాల మేరకు దౌల్తాబాద్‌లో టాస్క్‌ఫోర్స్ సీఐ రమేష్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. తెలంగాణ ట్రేడర్స్, జ్యోతి ట్రేడర్స్, శ్రీలక్ష్మీ రైతు సేవా కేంద్రం, బాలాజీ రైతు సేవా కేంద్రాలలో తనిఖీలు నిర్వహించారు. పలు దుకాణాలలో కాలం చెల్లిన వివిధ రకాల విత్తనాల 75 ప్యాకెట్లు, వివిధ రకాల కాలం చెల్లిన పురుగు మందులు 60 లీటర్లు 55 కేజీల పౌడర్, వివిధ రకాల విత్తనాలు 75 కిలలో స్వాధీనం చేసుకొని వ్యవసాయ అధికారి గోవింద్‌రాజుకు అప్పగించారు. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ సీఐ రమేష్ మాట్లాడుతూ నకిలీ, కాలం చెల్లిన విత్తనాలు, పురుగు మందులు అమ్మే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దుకాణాలను తనిఖీ చేయడం జరుగుతుందని రైతులను మోసం చేసే యజమానులపై చర్యలు తప్పవన్నారు. రైతులు వ్యవసాయ అధికారులు సూచించిన విత్తనాలు మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. ఏ దుకాణంలో కొనుగోలు చేసిన రైతులు రసీదు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా నకిలీ విత్తనాలు, కాలం చెల్లిన పురుగుల మందులు అమ్మినట్లు తెలిస్తే వెంటనే పోలీసు కమిషనరేట్ కంట్రోల్ రూం నంబరు 8712667100కు సమాచారం అందించాలన్నారు.

**కోహెడలో...**

సీపీ ఆదేశాల మేరకు కోహెడలో ఎస్ఐ నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సీడ్స్, ఫర్టిలైజర్ దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్, డెలివరీరిజిస్టర్, బిల్‌బుక్ తదితర రికార్డ్సు తనిఖీ చేసి దుకాణాలలో ఉన్న సీడ్స్, ఫర్టిలైజర్‌ను పరిశీలించారు. దుకాణాలలో ఎలాంటి నకిలీ విత్తనాలు, పురుగుల మందులు లభించలేదు. అనంతరం ఎస్ఐ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ నకిలీ విత్తనాలు, పురుగుల మందులు అమ్మితే సహించేది లేదన్నారు. రైతులను మోసం చేయాలని చూస్తే చట్ట పరంగా చర్యలు తప్పవన్నారు.

**మర్కుక్‌లో...**

**మర్కుక్, జూన్ 23 (ప్రభాతవార్త):** మండలంలోని పలు ఫర్టిలైజర్ షాపుల్లో శుక్రవారం ఎస్ఐ హరీష్‌గౌడ్ మండల వ్యవసాయాధికారి నాగేందర్‌రెడ్డితో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ఫర్టిలైజర్ షాపుల్లో రికార్డులను, ఎరువులను, సర్టిఫికెట్స్, స్టోర్ వివరాలను పరిశీలించారు.

అనంతరం వారు మాట్లాడుతూ దుకాణదారులు నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు విక్రయిస్తే పిడి ఆక్ట్ కింద కేసులు నమోదు చేస్తామన్నారు. రైతులు ప్రభుత్వ ఆమోదం పొందిన షాపుల్లోనే విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలు సమయంలో రశీదు తీసు కోవాలన్నారు.

**అక్కన్నపేటలో...**

**అక్కన్నపేట, జూన్ 23, ప్రభాతవార్త**

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ ఎర్రల కిరణ్ అన్నారు. శుక్రవారం అక్కన్నపేటలో ఉన్న సీడ్స్, ఫర్టిలైజర్ షాపులను ఎస్ఐ తాండ్ర వివేక్, ఏఈవో సబిహాతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిలీ విత్తనాలు, పురుగు మందులు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు విత్తనాలు తీసుకునే సమయంలో అప్రమత్తంగా ఉంటూ వ్యవసాయాధికారులు సూచించే విత్తనాలనే తీసుకోవాలని తీసుకునే ప్రతి దాకిని బిల్లు తీసు కోవాలన్నారు. ఎక్కడైనా నకిలీ విత్తనాలు విక్రయించినా, విక్రయించినట్లు తెలిసినా పోలీస్ కమిషనర్ కంట్రోల్‌రూం నం 8712667100కు సంప్రదించాలని ఆయన సూచించారు.


డిజిటల్ లావాదేవీలపై అవగాహన కల్పిస్తున్న డీఆర్డీవో భీమయ్య

## డిజిటల్ లావాదేవీలు సులభతరం : డిఆర్‌డివో భీమయ్య

**చిన్నశంకరంపేట, జూన్ 23, ప్రభాతవార్త :** డిజిటల్ లావాదేవీల వల్ల సమయం, వ్యయ ఖర్చులు తగ్గుతాయని మహిళా సంఘం సభ్యులకు జిల్లా అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి భీమయ్య సూచించారు. శుక్రవారం మండల పరిధి శాలిపేటలో డిజిటల్ లావాదేవీలపై మహిళా సంఘం సభ్యులకు డిజిటల్ లావాదేవీలపై అవగాహన కల్పించారు. డిజిటల్ పద్ధతిలో లావాదేవీలు సులభతరంగా చేయవచ్చని, నగదును త్వరగా బదలీలు చేయవచ్చన్నారు. ఈ లావాదేవీల వల్ల బ్యాంకుకు వెళ్లి రావడానికి అయ్యే ఖర్చులు తగ్గుతాయన్నారు. ప్రతి మహిళా సంఘం సభ్యులు డిజిటల్ లావాదేవీలు చేసేలా చూడాలని ఆయన అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డీపీఎం వెంకటేశం, యూనియన్ బ్యాంకు మేనేజర్ మల్లిఖార్జున్, ఏపీఎం లక్ష్మీనారాయణ, సీసీ యశోద, సర్పంచి పోచయ్య, వీఓఏలు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి : ఏబివిపి


రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న ఏబీవీపీ నాయకులు

**మెదక్ మున్సిపాలిటీ, జూన్ 23 ప్రభాతవార్త:** విద్యారంగ సమస్యలను పరిష్కరిస్తూ పెండింగ్‌లోఉన్న 5,300 కోట్ల రూపాయల ఫీజ్ రియంబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మెదక్ పట్టణంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్రప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ స్టీరింగ్ కమిటీ మెంబర్ మల్యాల రాకేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా గాలికి వదిలేసి రాజకీయ పబ్బం గడుపుతుందన్నారు. పాఠశాలలు, కళాశాలలు ప్రారంభమైన 20 రోజులు గడుస్తున్నా కనీసం మౌలిక వసతులు కల్పించలేదన్నారు. ప్రైవేట్ యాజమాన్యాలు వేలాది రూపాయలు పుస్తకాలు, ఫీజుల పేరుతో దండుకుంటున్నా విద్యాధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని పాలించడానికి ఎలంటి నైతిక పద్దతి లేని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. హాస్టళ్లలో మౌలిక వసతులులేక బడుగు, బలహీన, పేద, మధ్యతరగతి విద్యార్థులు చనిపోతున్నా కనీసం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. నిరంతరం విద్యారంగ సమస్యలపై పోరాటాలు చేస్తున్న విద్యార్థి పరిషత్ కార్యకర్తలపై అనేక విధాలుగా కేసులు బనాయించి జైలుకు పంపుతున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సమస్యల పట్ల స్పందించి వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ శశికాంత్, నగర కార్యదర్శి ఉదయ్, అనిల్, నితిన్, రాజేష్, అరవింద్, మీరజ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటుబుక్కుల పంపిణీ

**రామాయంపేట, జూన్ 23, ప్రభాతవార్త :** రామాయంపేట మండలం లక్ష్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, రామాయంపేట ఎంఈవో నీలకంఠంలు శుక్రవారం సందర్శించారు. పదో తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షల గురించి ఎలా చదవాలి అనే అంశంపై చక్కని సూచనలు చేసి విద్యార్థిని, విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేసిన ఉచిత నోట్‌బుక్స్‌ను పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్. నర్సింగ్‌రావు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మైనంపల్లి రోహిత్‌కు మద్దతు తెలిపిన గ్రామస్థులు

**రామాయంపేట, జూన్ 23, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఆర్. వెంకటాపూర్, సుతార్‌పల్లి, రాయిలాపూర్ గ్రామాలకు చెందిన 200 మంది వెంకుగారి శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో మైనంపల్లి రోహిత్‌కు మద్దతుగా శుక్రవారం ఆయన నివాసానికి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎస్‌వో మండల యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్‌సాగర్, పట్టణ యూత్ అధ్యక్షుడు చింటు, సత్యం రాయిలాపూర్ కుమార్, బన్సిరాథోడ్, కమ్మరి రమేష్, సుతారిపల్లి మాజీ సర్పంచ్ రామస్వామి తదితరులు ఉన్నారు.


మైనంపల్లి రోహిత్ వద్దకు వెళ్తున్న దృశ్యం


శ్యాంప్రసాద్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న బీజేపీ నేతలు

## శ్యాంప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళులు

**పెద్దశంకరంపేట, జూన్ 23 ప్రభాతవార్త:** ప్రముఖ జాతీయ వాది, భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యాంప్రసాద్ ముఖర్జీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని బీజేపీ మండల అధ్యక్షుడు కోణం విఠల్ అన్నారు. శుక్రవారం పెద్దశంకరంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శ్యాంప్రసాద్ ముఖర్జీ పుణ్యతిథి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భారతదేశంలో కాశ్మీర్ సంపూర్ణ అంతర్భాగమని ఆయన అప్పుడే అన్నారని తెలిపారు. ఈ కార్యనరకమంలో మండల బీజేపీ నాయకులు శ్రావణ్, మంగళ కృష్ణ, సంగమేశ్వర్, విజయ్ కుమార్, రవి, అంజయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

**మెదక్ పట్టణంలో...**


శ్యాంప్రసాద్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న బీజేపీ నేతలు

**మెదక్ అర్బన్, జూన్ 23 ప్రభాతవార్త:** జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యాం ప్రసాద్‌ముఖర్జీ బలిదాన దినోత్సవం సందర్భంగా శుక్రవారం మెదక్ పట్టణంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి బీజేపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశంలో అంతర్భాగమైన జమ్మూకాశ్మీర్‌లో వేరే జెండా ఉండడాన్ని, జమ్మూకాశ్మీర్‌కు వెళ్లాలంటే వీసా తీసుకోవాల్సినటువంటి సందర్భాన్ని, జమ్మూ కాశ్మీర్‌లో వేరే రాజ్యాంగం అమలులో ఉండడాన్ని శ్యాం ప్రసాద్ ముఖర్జీ తీవ్రంగా ఖండించారన్నారు. ఒకే దేశంలో రెండు జెండాలు, రెండు చట్టాలు ఉండటం సరికాదని, జమ్మూ కాశ్మీర్‌కు వీసా లేకుండా ప్రయాణం చేసి ప్రభుత్వ వేధింపులకు గురై తాను బలిదానం కావడం జరిగిందన్నారు. అప్పటి శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయాన్ని నేటి భారత ప్రధాని నరేంద్ర మోడీ వల్ల 370వ ఆర్టికల్ రద్దు చేసి శ్యాం ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళులు అర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లాల విజయ్, అసెంబ్లీ కన్వీనర్ ఎక్కలదేవి మధు, మండల అధ్యక్షులు నాయిని ప్రసాద్, పట్లోళ్ల రాజు, ఆకుల ప్రభాకర్, రంజిత్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్, లోకేష్, కల్కి నాగరాజు, మహిళా మోర్చా అధ్యక్షురాలు సంగీత, ఆకుల రాము, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రామంతాపూర్‌లో ఇంటింటికి 'బిజెపి'


ప్రజలకు కేంద్ర సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న బిజెపి నాయకులు

**వెల్దుర్తి, జూన్ 23 ప్రభాతవార్త:** మాసాయిపేట మండలం రామంతాపూర్ తండాలో మహాజన సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని బీజేపీ మండల అధ్యక్షులు పాపన్నగారి వేణు గోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం రామాంతాపూర్ తండా గ్రామంలో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. భారత ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వానికి మద్దతు పలుకుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ అధ్యక్షులు శ్రీను, యాదగిరి, సాయిలు, భాస్కర్, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కురుస్తున్న వర్షం.. కర్షకుల్లో హర్షం

**వెల్దుర్తి, జూన్ 23 ప్రభాతవార్త:** వారం నుండి వేడిగా ఉన్న వాతావరణం ఒక్కసారిగి చల్లబడి మోస్తరు వర్షాలుకురుస్తుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో వర్షాకాలం వరి నాట్ల కోసం తుకాలు వేయడంలో రైతులు నిమగ్నమవుతున్నారు. బోరుబావులు ఉన్న చోట ముందుగానే వరి నాట్లు వేయడానికి వ్యవసాయ రైతులు సన్నద్ధమవుతుండగా, గత మూడు రోజుల నుండి వర్షాలు కురుస్తుండటంతో చెరువుల క్రింద ఆయకట్టు రైతులు సైతం దుక్కులు దున్ని తుకాలు వేయడానికి సన్నద్ధమవుతున్నారు. వర్షాలు కురుస్తుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


సేవా కార్యక్రమాలను ప్రారంభిస్తున్న దృశ్యం సిద్దిపేటలో దొడ్డ మోహన్‌రావు, అర్చన్‌రాజ్

## వాసవీ క్లబ్‌ల సేవా కార్యక్రమాలు అభినందనీయం

**సిద్దిపేట రూరల్, జూన్ 23, ప్రభాతవార్త :** సిద్దిపేట వాసవీ, వనిత, వాసవి యూత్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో డిఎడబ్ల్యుఎన్ టూ డియుఎస్‌కే ప్రోగ్రాంలో భాగంగా శుక్రవారం దొడ్డ మోహన్‌రావు, విసిఐ నాయకులు జైన అర్చనరాజ్ చేతుల మీదుగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ముగ్గురు పేదలకు 25 కిలలో బియ్యం, కిరాణా సరుకులు, 30 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అలాగే పేద రైతులకు యూరియా పంపిణీతో పాటు ఆర్మీ కుటుంబానికి సన్మానం చేశారు. సిరిసిల్ల బైపాస్ రోడ్డులో వెల్‌కమ్ బోర్డు, కాటన్ మార్కెట్, వాసవినగర్‌లో సిమెంట్ బెంచిలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దొడ్డ మోహన్‌రావు, జైన అర్చనరాజ్‌లు మాట్లాడుతూ సిద్దిపేటలోని మూడు వాసవీక్లబ్‌లు సేవ కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నాయన్నారు. కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ పుల్లూరు శివకుమార్, ఐపీసీలు యాద శ్రీనివాస్, గంప కృష్ణమూర్తి, జిల్లా ఇంచార్జిలు మాంకాల నవీన్‌కుమార్, తడ్కమడ్ల శంకరయ్య, జోన్ చైర్మన్ సోమ వనజ, రీజియన్ కార్యదర్శి మాంకాళ శ్రీనివాస్, క్లబ్‌ల పిఎస్టీలు రాజేంద్రప్రసాద్, కృష్ణవేణి, హరికిరణ్, రవి, వేణు, విజయలక్ష్మీ, శంకర్, సంతోష్, సుప్రియ, లింగ శ్రీనివాస్, బాలయ్య, రాజు, వెంకటేశం, రమేష్, వీరేశం, శివకుమార్, సరోజ, మంజుల, వినోద, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట 64వ బూత్‌లో ఇంటింటికి బిజెపి


బిజెపి పాలనపై కరపత్రాలను అందజేస్తున్న నాయకులు

**సిద్దిపేట రూరల్, జూన్ 23, ప్రభాతవార్త:** మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బిజెపి జిల్లా కార్యదర్శి అంబడిపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటింటికి బిజెపి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని 64వ బూత్‌లో ప్రధాని నరేంద్రమోడీ తొమ్మిదేళ్ల సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమం ఇంటింటికి తిరుగుతూ వివరించారు. ఈ సందర్భంగా బిజెపి పాలనపై కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం అంబడిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధాని మోడీ దేశాన్ని అన్నిరంగాలలో ముందుకు తీసుకపోవడంతో పాటు పేదల, రైతుల సంక్షేమానికి కృషిచేస్తున్నారని తెలిపారు. ఇంటింటికి బిజెపి కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు శశిధర్, యాదవ్‌రావు, అశయ్య, భీమరిలింగం, రంజిత్‌కుమార్, హరిబాబు, రమేష్‌యాదవ్, ఎల్లం పాల్గొన్నారు.

## అధికార పార్టీకి తొత్తుగా పనిచేస్తున్న మున్సిపల్ కమిషనర్

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు**


మాట్లాడుతున్న అత్తు

**సిద్దిపేట రూరల్, జూన్ 23, ప్రభాతవార్త :** పార్టీలు, కుల మతాలకు అతీతంగా పనిచేయాల్సిన మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్ అధికార పార్టీకి తొత్తుగా పనిచేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం.డి. ఇమామ్ (అత్తు) ఆరోపించారు. సిద్దిపేటలో ఆయన శుక్రవారం మాట్లాడుతూ తంజీమ్ రద్దుచేస్తే ఆ నాయకులతో బక్రిద్ ఏర్పాట్లపై సమావేశం నిర్వహించడం సరికాదని ముస్లిం పెద్దలు అంటే బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారని ప్రశ్నించారు. తంజీమ్ రద్దు అయిందని త్వరలో ఎన్నికలు నిర్వహించనున్నారని తెలిపారు. విషయం తెలవకుండా తంజీమ్, అధికార పార్టీకి చెందిన ముస్లిం నాయకులతో సమావేశం నిర్వహించడం సరికాదన్నారు. బక్రీద్ పండుగ నేపథ్యంలో శ్మశానవాటికలను శుభ్రం చేయించాలన్నారు. కమిషనర్ అధికార పార్టీకి అండగా పని చేయడం మానుకోవాలన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు గయాజుద్దీన్, రాషద్ తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పర్వదినానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్**


తంజీమ్ పెద్దలు, మైనార్టీ కౌన్సిలర్లతో సమావేశం నిర్వహిస్తున్న కమిషనర్

**సిద్దిపేట రూరల్, జూన్ 23, ప్రభాతవార్త :** సిద్దిపేట పట్టణ మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్ బక్రీద్ పర్వదినం సందర్భంగా మున్సిపల్ పక్షణ చేయాల్సిన ఏర్పాట్లపై వైస్ చైర్మన్ జంగటి కనకరాజు, తంజీమ్ పెద్దలు, మైనార్టీ కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పట్టణంలోని అన్ని మసీదులు, ఈద్గాల వద్ద శానిటేషన్ పనులు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హెల్ప్ లైన్ డెస్క్, తాగునీటి ఏర్పాట్లు చేయాలన్నారు. ఖుర్బానీ చేసిన అనంతరం వ్యర్థాలను మున్సిపల్ వాహనాల ద్వారా తరలించాలన్నారు. బక్రీద్ పర్వదినం సందర్భంగా పకడ్బంధీగా ఏర్పాట్లు చేయాలన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు రియాజుద్దీన్, తాడూరి సాయి, బిఆర్ఎస్ నాయకులు, ముస్లిం పెద్దలు వజీరుద్దీన్, మోయిజ్, సయిద్ తంజీమ్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## టి.ఉద్యమకారుడు రాజును సన్మానించిన ఎమ్మెల్యే

**కోహెడ, జూన్ 23, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవం దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు పిడిశెట్టి రాజును హుస్నాబాద్ ఎమ్మెల్యే ఓడితల సతీష్‌కుమార్ శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. పిడిశెట్టి రాజు మలి దశ తెలంగాణ ఉద్యమంలో తన వంతు పాత్ర నిర్వహించారని ఎమ్మెల్యే సతీష్‌కుమార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అవుల మహేందర్, సీనియర్ నాయకులు కొక్కుల సురేష్, మాజీ సర్పంచ్ తోట అంజనేయులు, సామాజిక వేత్తలు వలస సుభాష్‌చంద్రబోస్, రాజు, సర్పంచ్ రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


పిడిశెట్టి రాజును సన్మానిస్తున్న హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్


సమావేశంలో మాట్లాడుతున్న యూత్ కాంగ్రెస్ నాయకుల దృశ్యం

## క్విజ్ పోటీలలో అధికార సంఖ్యలో పాల్గొనాలి
**-యూత్ కాంగ్రెస్ నాయకుల పిలుపు**

**జహీరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** హైద్రాబాద్‌యూత్ డిక్లరేషన్‌లో భాగంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించే రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీలలో యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని యువజన కాంగ్రెస్ విభాగం జిల్లా ఇంచార్జి తరుణ్‌గౌడ్, జిల్లా అధ్యక్షులు ఉదయ్ శంకర్ పాటిల్‌లు పిలుపునిచ్చారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేఆరెడ్డి పిలుపు మేరకు నియోజకవర్గ అధ్యక్షులు నరేష్‌గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో యూత్ కాంగ్రెస్ నాయకులతో ఆన్‌లైన్ క్విజ్‌లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జులై 1వ తారీఖు వరకు 7661899899 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చి తమ పేరు వివరాలను నమోదు చేసుకోవాలని తరుణ్‌గౌడ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ కమిటి బాధ్యులు బానోతు రాజు, మల్లికార్జున్, మహమ్మద్ జహీర్, బబ్లూ, నరేష్, అభిలాష్, మహమ్మద్ షాకిఫ్, రామ్ చంద్రారెడ్డి, ప్రశాంత్, సంతోష్‌రెడ్డి, సురేష్, తేజ, స్వరాజ్, నరసింహ పాల్గొన్నారు.

## రైతులకు మినికిట్ విత్తనాల పంపిణీ


మినికిట్ విత్తనాలను పంపిణి చేస్తున్న ఎంపిపి అధ్యక్షుల దృశ్యం

**నాగల్‌గిద్ద, జూన్ 23, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నాగల్‌గిద్దలో శుక్రవారం రైతులకు మిని కిట్ సోయా, మినుము విత్తనాలను పంపిణి చేశారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న మినికిట్ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకుని పంటల దిగుబడిని పెంచుకుని ఆర్థికంగా స్థిరపడాలని ఎంపిపి అధ్యక్షులు మోతిబాయి రాథోడ్ సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేశం, రైతు బంధు అధ్యక్షులు నందు పాటిల్, ఏఈఓలు నగేష్, సంతోష్, మహిపాల్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## గౌడ్గావ్ జనవాడలో సిసి రోడ్డు పనులు


సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

**నాగల్‌గిద్ద, జూన్ 23, ప్రభాతవార్త:** మండలంలోని గౌడ్గావ్ జనవాడ గ్రామంలో ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు సిసి రోడ్డు నిర్మాణ పనులను బిఆర్ఎస్ నాయకులు ప్రారంభించారు. ఎస్టిఎఫ్ 20 లక్షల రూపాయల నిధులతో గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభం కావడంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో నాయకులు అనిల్ పాటిల్, సదానంద్, కట్టే భాను పాటిల్, వైద్యనాథ్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా మామిడి మోహన్‌రెడ్డి


బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న మోహన్‌రెడ్డి

**రాయపోల్, జూన్23 ప్రభాతవార్త:** కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటానని బీఆర్ఎస్ దుబ్బాక నియోజకవర్గ సీనియర్ నాయకులు మామిడి మోహన్‌రెడ్డి అన్నారు. రాయపోల్ మండలపరిధిలోని అనాజిపూ ర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త శ్రావణ్‌కుమార్ తండ్రి మరణించిన విష యం తెలుసుకున్న మామిడి మోహన్‌రెడ్డి వారి కుటుంబాన్నిపరా మర్శించి ఆర్థిక సహాయం అందజేసారు. అలాగే మంతూర్ గ్రామంలో రంజాన్ భార్య అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని, అలాగే తల్ల బాలయ్య తల్లి మృతి చెందడంతో వారు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసారు. జడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, మండలకో ఆప్షన్ సభ్యులు పర్వేజ్ హైమాద్, అనాజిపూర్ గ్రామ సర్పంచ్ శోభ, బీఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులు బాలరాజ్‌గౌడ్, వా ర్డు మెంబర్లు జోడు రామన్న, బెస్త వెంకట్, ఇస్తారు, సీనియర్ నాయ కులు వెంకట్‌గౌడ్, సాకలి యా దగిరి, కాశిరెడ్డి నరసింహారెడ్డి, గడదం రాములు, పులి మల్లేశం, రాయపోల్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ చారి, ఆత్మకమిటీ డైరెక్టర్ ముర ళిగౌడ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బాసం నరసింహారెడ్డి, తుడుం ప్రశాంత్ పాల్గొన్నారు.

## జగన్నాథ రథయాత్రకు రాజుకు ఆహ్వానం


ఆహ్వాన పత్రం అందచేస్తున్న అర్చకుల దృశ్యం

**సదాశివపేట, జూన్ 23, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో ఈ నెల 24వ తారీఖున నిర్వహించే శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవాలను తిలకించేందుకు తరలిరావాలని శ్రీ పూరి జగన్నాథ స్వామి ఆలయ పూజరులు శుక్రవారం రాజు స్వగృహంలో అందచేశారు. 24న సంగారెడ్డి పట్టణంలోని నటరాజ్ సినిమా థియేటర్ నుంచి పిఎస్ఆర్ గార్డెన్స్ వరకు అత్యంత వైభవంగా శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవాలను నిర్వహించనున్నట్లు అర్చకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజకు అర్చకులు స్వామి ప్రసాదం, ఆహ్వాన పత్రికలను అందచేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో మహోత్సవ కమిటి బాధ్యులు పాల్గొన్నారు.

**టికు వెడ్స్ షేరు సినిమా నుంచి తుమ్సే మిల్కేపాట విడుదల**

సోనీ మ్యూజిక్ ఎంటర్‌టైన్‌మెంట్ అమెజాన్ ప్రైమ్ వీడియోతో కలిసి మనసును కుదిపే ట్రాక్ అయిన తుమ్సే మిల్కే అనే ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న కామెడీ డ్రామా అయిన టికు వెడ్స్ షేరు అనే సినిమా నుంచి ఈ పాటను విడుదల చేసింది. ఈ సందర్భంగా గాయకుడు మోహిత్ చౌహా న్ మాట్లాడుతూ ఈ పాటలో గౌరవ్ ఛటర్జీ సాయి కబీర్‌తో కలిసి పనిచేయ డం చాలా ఆనందంగా ఉందన్నారు.

# సమిష్టి కృషితోనే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి


మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరువు, జూన్ 23, ప్రభాతవార్త:** ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి సాధ్య మవుతుందని, ఇందుకు ఉదాహరణ పటాన్‌చెరువు నియో జకవర్గంలోని అత్యధిక గ్రామపంచాయతీలకు జిల్లా, రాష్ట్ర స్థాయి అవార్డులు రావడమేనని పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పటాన్‌చెరువు మండల పరిషత్ అధ్యక్షులు సుష్మాశ్రీ వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పటాన్‌చెరువు సభలో పటాన్‌చెరువు నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామపంచాయతీకి 15 లక్షల రూపాయలు మంజూరు చేశారని తెలిపారు. ఎన్నికల కోడ్ వచ్చే లోపు ప్రతి పైసా పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసు కోవాలని కోరారు. ప్రజలు మనపై నమ్మకంతో గురుతర బాధ్యత అప్పగించారని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో యువత మత్తుపదార్థాలకు బానిస అవు తున్నారని పలువురు ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఎక్సైజ్, పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి డ్రగ్స్ రాకసిని తరిమికొట్టాలని ఆదేశించారు. తాను ఎంపిటిసిగా, ఎంపిపిగా పని చేసిన రోజుల్లో లక్ష రూపాయల మంజూరు కోసం కార్యాలయం చుట్టూ తిరగాల్సి వచ్చేదని నేడు సీఎం కేసీఆర్ నాయకత్వంలో గ్రామాలకు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు సొంత నిధులతో అభివృద్ధి పరుగులు పెట్టిస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనులను నిర్దేశించిన గడువు లోగా పూర్తి చేయాలని లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని అధికారులను హెచ్చ రించారు. శంకుస్థాపన చేసి కాలయాపన చేయడం తనకు నచ్చదని పేర్కొన్నారు. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలని మిగతా సమయం అంతా అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పనలో నిమగ్నం కావాలని సూచించారు. అనంతరం వివిధ విభాగాల్లో జిల్లా, రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకున్న రామేశ్వరంబండ, కర్ధనూర్ గ్రామ పంచాయతీల పాలకవర్గాలను ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ఘనంగా సన్మానించారు.

**ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికి ఘన సన్మానం**

పటాన్‌చెరువు నియోజకవర్గ పరిధిలోని గ్రామాలకు 15 లక్షల రూపాయల చొప్పున సీఎం కేసీఆర్ చేత మంజూరు చేయించడం పట్ల పటాన్‌చెరువు ఎంపిపి సుష్మాశ్రీ వేణుగోపాల్‌రెడ్డి, జడ్పీటిసి సుప్రజా వెంకట్‌రెడ్డి, మండల ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి ఎమ్మెల్యేగా మహిపాల్‌రెడ్డికి టికెట్ కేటాయిస్తూ సీఎం కేసీఆర్ ప్రకటన చేయడం పట్ల ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మండల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఏఎంసి ఛైర్మన్ విజయ్‌కుమార్, ఎంపిడిఓ బన్సీలాల్, పంచాయతీరాజ్ శాఖ డీఈ సురేష్, డిప్యూటి తహశీల్దార్ రాములు అధికారులు పాల్గొన్నారు.

# అసైన్డ్ భూమిని ఆక్రమించిన వోక్సన్ బిజినెస్ స్కూల్

**పాఠశాల ఆవరణలో తీన్మార్ మల్లన్న టీం నిరసన**


నిరసన వ్యక్తం చేస్తున్న తీన్మార్ మల్లన్న టీం, భూ బాధితుల దృశ్యం

**మునిపల్లి, జూన్ 23, ప్రభాతవార్త:** విద్యా బుద్దులు చెప్పాల్సిన ఆ పాఠశాల యాజమాన్యం చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటం విస్మయాన్ని కల్గిస్తోంది. పేదలకు అందచేసిన అసైన్‌మెంట్ భూమిని ఆక్రమించుకోవడమే కాకుండా అటుగా వచ్చిన భూ బాధితులను గెంటేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న సంఘటనకు సంబందించి బాధితులు, తీన్మార్ మల్లన్న రాష్ట్ర కమిటి సభ్యుల కథనం ప్రకారం... సంగారెడ్డి జిల్లా జాతీయ రహదారి పక్కనే గల వోక్సాన్ బిజినెస్ స్కూల్ యాజమాన్యం మునిపల్లి మండలంలోని కంకోల్ గ్రామానికి చెందిన నిరుపేదలకు అందచేసిన అసైన్‌మెంట్ భూమిని కబ్జా చేసుకుంది. గ్రామ శివారులోని సర్వే నంబర్ 236ఇలో ఆలకుంట ఎల్లమ్మకు ఒక ఎకరం 36గంటలు, సంగం అడివమ్మకు సర్వే నబర్ 236ఆ లోని అసైన్‌మెంట్ భూమిని గత 20 సంవత్సరాల క్రితం అప్పటి ప్రభుత్వం జీవనోపాధికై పంపిణి చేసింది. సదరు భూమిని వోక్సన్ బిజినెస్ స్కూల్ వారు ఆక్రమించి అటుగా రైతులకు వెళ్లకుండా అడ్డుకుంటూ దౌర్జన్యానికి పాల్పడుండటంతో బాధితులు తీన్మార్ మల్లన్నను సంప్రదించడంతో శుక్రవారం తాము స్కూల్ ఆవరణలో నిరసన వ్యక్తం చేసి తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేశామని తీన్మార్ మల్లన్న రాష్ట్ర కమిటి టీం సభ్యులు రమేష్‌యాదవ్ పేర్కొన్నారు. స్కూల్ యాజమాన్యం పోలీసులతో అక్రమ అరెస్టులు చేయిస్తూ బాధితులను భయబ్రాంతులకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వోక్సన్ స్కూల్ వారు ఆక్రమించిన భూమిని రైతులకు అందించేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు వివరించారు. ఈ విషయమై తహసీల్దార్‌ను వివరణ కోరగా బాధితులకు, యాజమాన్యానికి నోటీసులు జారీ చేశామని, అసైన్డ్ భూమిని ఎలా కబ్జా చేస్తారని తహసీల్దార్ ఎదురు ప్రశ్నించడం కొస మెరుపు. కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం జిల్లా కమిటి అధ్యక్షులు నరేస్, జహీరాబాద్ నియోజకవర్గ కన్వీనర్ నర్సింలు, రాయికోడ్ మండల అధ్యక్షులు బోయిన జగన్నాథ్, మునిపల్లి మండల అధ్యక్షులు జగన్, నాగిరెడ్డిపల్లి గోపాల్, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక రవాణా అక్రమ చేస్తే కఠిన చర్యలు : ఆర్డీఓ


ఇసుక అక్రమ నిల్వలను పరిశీలిస్తున్న ఆర్డీఓ రవిందర్‌రెడ్డి

**హత్నూర జూన్ 23, ప్రభాతవార్త:** అక్రమంగా ఇసుక తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సంగారెడ్డి ఆర్డీఓ రవిందర్‌రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం హత్నూర మండలం నవాబుపేట గ్రామం పరిధిలోని మంజీర నదినుండి అక్రమంగా తరలించి నిల్వచేసిన ఇసుక నిల్వలను అయన పరిశీలించారు. అక్రమంగా ఇసుక తరలిస్తే సహించేదిలేదని అన్నారు. నిల్వచేసిన ఇసుక కుప్పలను సీజ్‌చేయాలని ఆర్ఐ శ్రీనివాస్‌ను ఆదేశించారు. సీజ్‌చేసిన ఇసుకను బహిరంగా వేలం వేయాలని ఆర్డీఓ ఆదేశించారు. ఇక ముందు అక్రమ ఇసుక రవాణ జరగకుండా చర్యలు తీసుకోవాలని అదికారులను ఆర్డీఓ ఆదేశించారు.

**తహసిల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ**

**హత్నూర జూన్ 23, ప్రభాతవార్త:** హత్నూర తహసిల్దార్ కార్యాలయాన్ని సంగారెడ్డి ఆర్డీఓ రవిందర్‌రెడ్డి శుక్రవారం ఆకస్మీకంగా తనిఖీ చేశారు. కార్యాలయం నిర్వహణ తీరును తహసిల్దార్ పద్మావితిని అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఓటర్ల నమోదు ప్రక్రయ పనితీరును పరిశీలించారు. అందుబాటులో ఉన్న బిఎల్ఓలతో సమావేశం నిర్వహించి వారికి ఓటర్లు ఏమోదులో తీసుకోవాల్సి చర్యల గురించి పలు సూచనలు చేశారు. కార్యాలయంలోని పలు రికార్డులను పరిశీలించారు. ఆర్డీఓ రవిందర్‌రెడ్డి వెంట తహసిల్దార్ పద్మావతి, ఆర్ఐ శ్రీనివాస్‌లు ఉన్నారు.

## ప్రభుత్వం భూముల నుంచి అక్రమంగా మట్టి తరలింపు
**పట్టించుకోని రెవెన్యూ అధికారులు**


ప్రభుత్వ భూమిలో నుండి మట్టిని తరలించగా ఏర్పడిన గుంతలు

**హత్నూర జూన్ 23, ప్రభాతవార్త:** హత్నూర మండలం గుండ్లమాచునూర్ గ్రామం పరిధిలోని ప్రభుత్వ భూములలో నుండి అక్రమంగా మట్టితరలిస్తున్నా, స్థానిక రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గ్రామం పరిధిలోని సర్వేనెంబర్ 237లోని ప్రభుత్వ భూములలోనుండి ప్రొక్లైనర్లతో టిప్పర్లలో నింపి మట్టిని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని వారు తెలిపారు. అక్రమ మట్టి తరలింపు దారులు ఆడిందే ఆటపాడిందే పాటగా పరిస్థితి మారిందని వారు ఆరోపిస్తున్నారు. అక్రమ మట్టి తరలింపు గురించి రెవన్యూ అధికారులకు పిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు. ఎక్కడ అవసరమైతే అక్కడ ఇష్టానుసారంగా గుంతలుతీసి మట్టిని తరలిస్తున్నారని అయినా అదికారులు పట్టించుకోవడంలేదని స్థానికుల ఆరోపిస్తున్నారు. జిల్లా ఉన్నాదికారులు ఇప్పటికైనా అక్రమ మట్టి తరలింపును అరికట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతన్నారు. ఈవిషయమై హత్నూర తహసిల్దార్ పద్మావతిని వివరణ కోరగా మట్టి తరలింపు విషయంలో తమకు ఏలాంటి పిర్యాదు అందలేదని అన్నారు. మట్టి తరలిస్తున్న విషయం తనదృష్టికి రాలేదని అన్నారు.

## డబుల్‌బెడ్ రూంఇండ్లు ఇవ్వాలని సిపిఎం ధర్నా
**శంకర్‌పల్లి, జూన్ 23 ప్రభాతవార్త:**

ఇండ్లు లేని నిరుపేదలు డబుల్‌బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయాలని సిపిఎం పార్టీ చేవెళ్ల డివిజన్ కన్వీనర్ అల్లి దేవేందర్, శంకర్‌పల్లి మండల కార్యదర్శి ఏనుగు మ ల్లారెడ్డిలు డిమాండ్ చేశారు. శంకర్‌పల్లి పట్టణంలో సిపిఎం కార్యాల యం నుంచి ఎమ్మార్వో కార్యాలయం వరకు శుక్రవారం ర్యాలీ నిర్వహించా రు. అనంతరం ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడిసెల్లో దారుణమైన జీవితాన్ని గడుపుతున్న పేదలకు డబుల్ బెడ్ రూంఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. చేవెళ్ల నియోజకవర్గంలో అనేక అనేక బంజారా, సికం, మిగులు భూ ములను రెవెన్యూ యంత్రాంగం పట్టించుకోవడం లేదని, పేద వారు మాత్రం వంద గజాలలో గుడిసెలు వేసుకుంటే వెంటనే స్పందించి కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ శంకర్‌పల్లి మండల నాయకులు నరసింహ, సురేష్, కుమ్మరి సత్యం, మహిళా నాయకురాలు పద్మ, రాధా, ఆయేషా పాల్గొన్నారు.


పంటల సాగుపై అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త విజయ్‌కుమార్

## పంటల సాగుపై వ్యవసాయ అధికారులకు అవగాహన
**-వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త విజయ్‌కుమార్**

**జహీరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** వ్యవసాయ సాగులో సాంకేతిక అంశాలపై వ్యవసాయ అధికారులకు శాస్త్రవేత్త డాక్టర్ యం విజయ్‌కుమార్ అవగాహన కల్పించారు. మండలంలోని కొత్తూర్(బి) గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి డివిజన్ పరిధిలోని ఆయా మండాలల వ్యవసాయ అధికారులు, రైతులు హాజరుకాగా న్యాల్‌కల్ మండలంలోని బసంత్‌పూర్ గ్రామ శివారులోని వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ యం విజయ్‌కుమార్ అవగాహన కల్పించారు. చెరుకు పంటకు సోకే వేరు పురుగు సమస్యను వ్యవక్షేత్రం వద్ద పరిశీలించారు. చెరుకు పంట సాగులో వేరు పురుగు, జొన్న మల్లె కలుపు సమస్య అధికంగా ఉంటుందని, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. రైతులు పంట విత్తనాలు విత్తుకుని ఉంటే వర్షాభావ పరిస్థితులు ఉన్నందున 13-0-45ని 5 గ్రాములను 1 లీటరు నీటిలో కలిపి వారానికి రెండు మార్లు పిచికారి చేసుకోవాలని తెలిపారు. కంది లాంటి పంటలను నర్సరీ పద్దతిలో పెంచుకుంటే నాటుకోవచ్చని, ఫలితంగా అధిక దిగుబుడుల పొందే అవకాశం ఉంటుందన్నారు. వ్యవసాయ అధికారులు అడిగిన పలు ప్రశ్నలకు శాస్త్రవేత్త డాక్టర్ యం విజయ్‌కుమార్ నివృతి చేశారు. కార్యక్రమంలో ఏఇఎ బిక్షపతి, ఆయా మండలాల వ్యవసాయ అధికారులు, ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

## న్యాల్‌కల్‌లో సిసి రోడ్డ పనులకు శ్రీకారం


సిసి రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుడుతున్న జడ్పిటిసి స్వప్న భాస్కర్ దృశ్యం

**న్యాల్‌కల్, జూన్ 23, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో సిసి రోడ్డు నిర్మాణానికి జడ్పీటిసి సభ్యులు బోడ స్వప్న భాస్కర్ గ్రామ సర్పంచ్‌తో కలిసి భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులను ప్రారంభించారు. గ్రామంలోని పిడబ్లుడి రోడ్డు నుంచి హిందూ స్మశాన వాటిక వరకు జిల్లా పరిషత్, సిడిపి పథకాల నుంచి 8లక్షల రూపాయలతో 200 మీటర్ల మేర సిసి రోడ్డు పనులు నిర్వహించనున్నట్లు జడ్పిటిసి సభ్యులు బోడ స్వప్న భాస్కర్ పేర్కొన్నారు. గ్రామంలోని హిందు స్మశాన వాటికకు వెళ్లే దారి సక్రమంగా లేక ఇన్నాళ్లు గ్రామస్థులు పడరాని పాట్లు పడ్డారని గుర్తు చేశారు. సమస్యను తెలుసుకుని సిసి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించుకుని పనులకు శుక్రవారం శ్రీకారం చుట్టినట్లు వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మఠం శివశంకరయ్యస్వామి, మాజీ సర్పంచ్, మాజీ మండల సర్పంచ్‌లు ఫోరం అధ్యక్షులు పడకంటి శ్రీనివాస్, ఆత్మ కమిటి డైరెక్టర్ శ్రీనివాస్, నాయకులు పడకంటి వెంకట్, సున్నపు సత్యనారాయణ, ఈసాం పటేల్, మక్సూద్, బస్వరాజ్, సిద్దన్న, మున్నూర్ అశోక్, రాములు, నర్సింహారెడ్డి, ప్రవీణ్, ప్రభు, హోతి చెన్నప్ప, వీరన్న, సమ్మప్ప, ఎర్రుల నర్సింలు, జగన్నాథ్, యూనూస్ ఖాన్, విఠల్‌రెడ్డి రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల కెవిపిఎస్ అధ్యక్షుడిగా రెగొండి లింగేష్
**పెద్దేముల్, జూన్ 23, ప్రభాతవార్త:**

పెద్దేముల్ మండల కేవిపిఎస్ అధ్యక్షుడిగా జె.లింగేష్(రెగొండి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం పెద్దేముల్ మండల కేంద్రంలో వికారాబాద్ కేవిపిఎస్ జిల్లా ప్రదాన కార్యదర్శి, రాష్ట్ర సహాయ కార్యదర్శి సోమారపు రవి, సీనియర్ నాయకులు కే.శ్రీనివాస్ అధ్వర్యంలో నూతన కమిటి నియామకం చేపట్టారు. కేవిపిఎస్ మండల అధ్యక్షుడిగా జే.లింగేష్, ఉపాధ్యాక్షు లుగా పెద్దేముల్ అవ్వనాగప్ప, అంజిలప్ప, ప్రధాన కార్యదర్శిగా హన్మాపూర్ చెన్నని విజయకుమార్, సభ్యులుగా పి.రాజు, పి. నర్సిములు, వెంకటప్ప, మొగులప్ప, గోపాల్, నర్సమ్మ, పద్మమ్మ, లాలమ్మ, లక్ష్మి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు జె.లింగేష్ మాట్లాడుతూ కేవిపిఎస్ బలోపే తానికి తన శక్తివంచన లేకుండా కృషిచేస్తానని, అందుకు కార్యవర్గ సభ్యులు సహకరించాలని అన్నారు.


ఉచిత హెల్త్ క్యాంప్‌లో రోగిని పరీక్షిస్తున్న డాక్టర్ దృశ్యం

## పట్టణంలో ఉచిత వైద్య శిబిరం

**సదాశివపేట, జూన్ 23, ప్రభాతవార్త:** అన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, ఛైర్మన్ కోడూరు శరత్ చంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని భవిత జూనియర్ కళాశాల ఆవరణలో ఉచిత వైద్య శిబిరాన్ని గౌతమ్ న్యూరో ఆసుపత్రి సహకారంతో నిర్వహించారు. శిబిరానికి చేరుకుని పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు వైద్యులు పరీక్షలు నిర్వహించి చికిత్సలు అందచేశారు. ఉదయం ప్రారంభమైన క్యాంప్‌కు ఆయా ప్రాంతాల ఉంచి 2వేల మంది వరకు చేరుకుని పరీక్షలు జరుపుకున్నారు. ప్రజలకు సేవా కార్యక్ర మాలు అందిచడమే ధ్యేయంగా పనిచేస్తానని జన్మదినం జరుపుకున్న కోడూరి శరత్ చంద్ర వివరించారు. ఫౌండేషన్ గౌరవ సభ్యులు, గౌతమ్ న్యూరో కేర్ ఆసుపత్రి డాక్టర్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

## సదాశివపేట బస్టాండ్‌కు కుర్చీల కేటాయించిన రాజు


బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన కుర్చీల దృశ్యం

**సదాశివపేట, జూన్ 23, ప్రభాతవార్త:** సదాశివపేట పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్‌లో బస్సుల కోసం వేచి చూసే ప్రయాణీకుల సౌకర్యార్థం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఎంఆర్ ఫౌండేషన్ ఛైర్మన్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు పులిమామిడి రాజు కుర్చీలను కేటాయించారు. సంగారెడ్డి ఆర్టిసి డిపో మేనేజర్ వినతి మేరకు రాజు 1లక్ష 25వేల రూపాయల తన స్వంత డబ్బులతో బస్టాండ్‌లో బస్సుల కోసం ఎదురుచూసే ప్రయాణీకుల కోసం సేద తీరేందుకు కుర్చీలు కేటాయించి మానవత్తం చాటుకున్నారు. సదాశివపేట బస్టాండ్‌లో కుర్చీలు బిగించినట్లు తెలుసుకున్న ప్రయాణీకులు దాత రాజును మనసార కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టీసి అధికారులు, సిబ్బంది రాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

## కరెంట్ షాక్‌తో ఆవు మృతి


మృతి చెందిన ఆవు

**న్యాల్‌కల్, జూన్ 23, ప్రభాతవార్త:** వద్యుద్ఘాతంతో కుటుంబ పోషణకు ఆసరగా ఉన్న ఆవు మృత్యువాత పడింది. మండలంలోని ఇబ్రహింపూర్ గ్రామానికి చెందిన దోవుర్ రాజేందర్‌కు చెందిన ఆవు గ్రామ శివారులోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద నుంచి మేత కోసం వెళుతున్న క్రమంలో విద్యుత్ తీగలు తగిలి షాక్ తగిలింది. ఆవుకు కరెంట్ షాట్ తకడంతో గిలగిలమంటూ కొట్టుకుంటూ అక్కడికి అక్కడే మృత్యువాత పడింది. కుటుంబ పోషణకు ఆసరాగా ఉన్న ఆవు విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం మూలంగా మృతి చెందినందున ప్రభుత్వం స్పందించి పేదకుటుంబమైన దోవుర్ రాజేందర్‌ను ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్థులు వినతి చేశారు.

## బైబుసుభాన్ దర్గాను దర్శించుకున్న సర్పంచ్


పెద్దలోడిలో బైబుసుభాన్ దర్గాను దర్శించుకుంటున్న సర్పంచ్ పార్వతి అశోక్ దృశ్యం

**మునిపల్లి, జూన్ 23, ప్రభాతవార్త:** మండలంలోని పెద్ద లోడి గ్రామం లోని బైబుసుభాన్ దర్గాను గ్రామ సర్పంచ్ పార్వతి అశోక్, ఎంపిటిసి సభ్యులు రేణుక వెంకటేశ్‌లు శుక్రవారం దర్శించుకున్నారు. దర్గా పరిస రాల్లో గ్రామ భక్తులు కందుర్గ్ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కం దుర్గ్ కార్యక్రమానికి హాజరైన సర్పంచ్, ఎంపిటిసి సభ్యులు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు విజయ్‌కుమార్, నాయకులు అశోక్, బస్వరాజ్, వీర న్నలు దర్గాను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఉస్సేన్, మైబుసాబ్, నిసార్, కరీం, పాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి నగదు పురస్కారం



విద్యార్థినికి నగదు పురాస్కారం అందజేస్తున్న దృశ్యం

**హత్నూర జూన్ 23, ప్రభాతవార్త:** హత్నూర మండలంలోని చింతల్‌చె రువు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవతరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి 9.5జిపిఎ సాధించిన విద్యార్థిని నిహారికకు గ్రామ సర్పంచ్ ఎ.సుధాకర్ శుక్రవారం పదివేల నగదు పుర స్కరం అందజేశారని పఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులకు ప్రోత్సహించడంలో భాగంగానే నగదు పురస్కారం అందజేశారని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థులకు మరింత ప్రోత్సాహం లబిస్తుందని అన్నారు.

**దేశంలో అతిపెద్ద లెర్నింగ్ యాప్‌అన్ అకాడమీ**

విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్‌డ్ 2023 పరీక్షలో అద్భుత విజయాలను నమోదు చేశారు. టాప్ 100లో 11 ఆల్ ఇండియా ర్యాంకులు సాధించింది. ఢిల్లీ జోన్‌లో అత్యుత్తమ ఆల్‌ఇండియార్యాంక్ 22 జోనల్ ర్యాంక్ 5ని సాధించాడు. ఇతర విద్యార్థుల్లో ధృవ్షెన్ ఆల్‌ఇం డియా ర్యాంక్ 36 మరియు ఐఐటీ ఖరగ్‌పూర్జోన్‌లో ర్యాంక్1 సాధించాడు.

**స్లోపీసీతో ఇబ్బంది పడుతున్నారా?**

నెమ్మదిగా నడిచే పర్సనల్ కంప్యూటర్ (స్లోపీసీ)నుంచి ఎదుర్కొనే సమస్యలకు వెస్టర్న్ డిజిటల్ విడుదల చేసిన సరికొత్త బ్లూఎస్ఎస్‌డీతో పరిష్కారం అభించనుంది. ఒక సర్వే ప్రకారం నెమ్మదిగా నడిచే పీసీ సిస్టమ్స్ 65 శాతం వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్య అనితెలిపింది.